# పతాకం న్యూస్

APTEL/25/A2082

PATHAKAM NEWS TELEGU DAILY | తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 110 | విశాఖపట్నం | 21-1-2026 బుధవారం | చీఫ్ ఎడిటర్ : శ్రీనివాస్ లెక్కల | పేజీలు: 8 | వెల: రూ.5/-

Volume : 01 | Issue : 110 | VISAKHAPATNAM | 21-1-2026 WEDNESDAY | CHIEF EDITOR: SRINIVAS LEKKALA | Pages:8 | Rate: Rs.5/-

Visakhapatnam, Srikakulam, Allurisitarama, Rajamahendravaram, Vijayawada, Tirupati, Anathapuram



రిపోర్టర్లు కావలెను

పతాకం న్యూస్ PATHAKAM NEWS TELEGU DAILY తెలుగు దినపత్రిక

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు శ్రీకాకుళం, పాడేరు, గోదావరి జిల్లాలు తో పాటు ఆంధ్రప్రదేశ్‌లో గల రాయలసీమ, జిల్లాలో జిల్లా రిపోర్టర్స్ కావలెను.
అనుభవం ఉన్న వారికి మొదట ప్రాధాన్యత ఇవ్వబడును.
ప్రతి వార్త ఉన్నది ఉన్నట్టుగా రాసి చూపిద్దాం రండి...

ఆఫీస్ ఇంఛార్జ్ : ఎల్.కృష్ణ రావు

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

9516171797, 9491286902


## ఆంధ్రప్రదేశ్‌ను బిజినెస్ ఫ్రెండ్లీ స్టేట్‌గా

# మారుస్తున్నాం: చంద్రబాబు




**దావోస్:** వచ్చిన ప్రతిసారి నిపుణుల నుంచి కొత్త విషయాలు తెలుసుకుంటున్నా, కొత్త ఆలోచనలు పంచుకుంటున్నానని ముఖ్యమంత్రి చంద్ర బాబు స్పష్టం చేశారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో పారిశ్రా మికవేత్తలతో భారత పరిశ్రమల సమాఖ్య నిర్వహించిన బ్రేక్ ఫాస్ట్ సెషన్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు హాజర య్యారు. భారత్ కేంద్రంగా అభివృద్ధి - ఏపీ సాను కూలతలపై సీఐఐ బ్రేక్ ఫాస్ట్ సెషన్‌లో సీఎం ప్రసంగించారు. "దశాబ్దాలుగా దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు హాజరవుతున్నానని దావోస్‌కు వచ్చిన ప్రతిసారీ పారిశ్రామికవేత్తలు, నిపుణుల నుంచి కొత్త విషయాలు తెలుసుకుంటూన్నా, కొత్త ఆలోచనలు పంచు కుంటూన్నా" అని చంద్రబాబు అన్నారు. టెక్నాలజీ సహా వివిధ రంగాల్లో వస్తున్న మార్పులను తెలుసుకుని పాలసీలు రూపొంది స్తానని వెల్లడించారు. దావోస్‌లో ప్రపంచ పారిశ్రామి కవేత్తల ఆలోచనలు అర్థం చేసుకుని రాష్ట్రాన్ని బిజినెస్ ఫ్రెండ్లీ స్టేట్‌గా మారుస్తున్నామని తెలిపారు. నాలెడ్జ్ ఎకానమీ దేశ ఆర్థిక వ్యవస్థనే మారుస్తుందని సంపద సృష్టి జరుగుతుందని వ్యాఖ్యానించారు. భారతీయులు, అందు లోనూ తెలుగు ప్రజలు టెక్నాలజీని అందిపుచ్చు కోవటంలో ముందుంటారని స్పష్టం చేసారు. టెక్నాలజీని సమర్థంగా వినియోగించుకుంటేనే అద్భుత ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. మరే దేశంలో లేని యువశక్తి భారత్?లో ఉందన్నారు. దేశానికి నేడు తిరుగులేని సమర్థ నాయకత్వం ఉందని తెలిపారు. ప్రస్తుతం ఏ రంగంలో అయినా పెట్టుబడులకు భారతదేశం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు అత్యుత్తమ గమ్య స్థానాలని వెల్లడించారు. 2047కు భారత్ ప్రపంచ శక్తిగా మారుతుందని ప్రతి ఒక్కరూ ఈ గ్రోత్ స్టోరీని చూస్తారనున్నారు. గతంలో పారిశ్రామికవేత్తలను ఏపీకి తేవాలంటే చాలా కష్టపడాల్సి వచ్చేదని ప్రస్తుతం తెలుగు ప్రజల విజయాలు, ఏపీ బ్రాండ్ సానుకూల అంశంగా మారాయని వెల్లడించారు. ప్రతీ రంగంలో నిర్దిష్టమైన లక్ష్యాలతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కావాలి, ఏపీకి రావాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని ప్రోత్సహిస్తుందని తెలిపారు. గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తితో కొత్త చరిత్రకు నాంది పలికామన్న సీఎం ఇక ప్రపంచ దేశాలకు ఎగుమతి చేస్తామని తెలిపారు. వ్యవసాయం రంగంతో పాటు వైద్య రంగంలోనూ డ్రోన్లను ఉపయోగించబోతున్నామన్నారు. 2026లో డ్రోన్ అంబులెన్స్ కూడా ఏపీలో ప్రారంభించే ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వచ్చాయని గుర్తు చేశారు. 1000 కిలోమీటర్లకు పైగా సముద్ర తీరం, పోర్టులు, ఎయిర్ పోర్టులు ఏపీకి ఉన్న బలం అన్నారు. వచ్చే 3-4 ఏళ్లలో 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం లక్ష్యంగా ప్రభుత్వ పని చేస్తోందని వెల్లడించారు.

ఏపీకి వచ్చి అమలు చేస్తున్న పాలసీలు, పెట్టుబడులకు ఉన్న సానుకూల పరిస్థితుల్ని స్వయంగా చూడాలని పారిశ్రామిక వేత్తలను కోరారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లాంటి విధానాలను పరీక్షించాకే పెట్టుబడులపై నిర్ణయం తీసుకోవాలని (తరువాయి 2వ పేజీలో)



2లో

## విశాఖ భూములను పప్పు బెల్లాల్లా పంచారని అమర్‌నాథ్ ఆగ్రహం



6లో

## రోజుకు ఎన్ని గంటలు నిద్రపోవాలి?



3లో

## బోనస్ ఇవ్వాలంటూ రోడ్డెక్కిన చెన్నై షాపింగ్ మాల్ ఉద్యోగులు

# ఏపీలో టెన్త్ పరీక్షల తుది షెడ్యూల్ విడుదల



**అమరావతి, పతాకం న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లో 10వ తరగతి పరీక్షల తుది షెడ్యూల్ విడుదల అయింది. గతంలో ఇచ్చిన టెంటేటివ్ షెడ్యూల్‌నే ఫైనల్ షెడ్యూల్‌గా ఖరారు చేస్తూ పరీక్షా విభాగం నేడు పాఠశాలలకు సమాచారం ఇచ్చింది. మార్చి 16 నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 వరకు ఈ పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు ఎస్ఎస్‌సీ బోర్డు పరీక్షల విభాగం డైరెక్టర్ ప్రకటన విడుదల చేశారు. మార్చి 16: మొదటి భాష, మార్చి 18: రెండవ భాష, మార్చి 20: ఇంగ్లీష్, మార్చి 23: గణితం, మార్చి 25: భౌతికశాస్త్రం (ఫిజిక్స్), మార్చి 28: జీవశాస్త్రం (బయాలజీ), మార్చి 30: సాంఘికశాస్త్రం (సోషల్ స్టడీస్), మార్చి 31: మొదటి భాష (పేపర్-2), ఏప్రిల్1: ఓఎస్ఎస్‌సీ రెండవ భాష (పేపర్-2).

## గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌పై

# పవన్ సమీక్షా సమావేశం



**అమరావతి, పతాకం న్యూస్:** గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, 50 శాతం గ్రీన్ కవర్ ప్రాజెక్ట్‌లపై సంబంధిత అధికారులతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంగళవారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని గ్రేట్ గ్రీన్ వాల్ 2030 నాటికి రాష్ట్రంలోని 1,034 కి.మీ తీరప్రాంతంలో 5 కిలోమీటర్ల వెడల్పు గ్రీన్ బెల్ట్‌గా ఏర్పడి ప్రధాన పర్యావరణ ప్రాజెక్ట్‌గా రూపాంతరం చెందాలని పవన్ ఆదేశించారు. ఇది తుఫాన్‌లు, సముద్ర మట్టం పెరుగుదల, కోత నుంచి రక్షించడానికి 'జీవన పర్యావరణ కవచం'ను ఏర్పరుస్తుందని ఆయన అన్నారు. ఈ నిర్ణయం అమలయితే.. జీవవైవిధ్యం, జీవనోపాధిని పెంచుతుందని ఆకాంక్షించారు. ఆఫ్రికన్ గ్రేట్ గ్రీన్ వాల్ చొరవ నుంచి ప్రేరణ పొందిందని.. మడ అడవులు, సరుగుడు, ఇతర ఉప్పునీటిని తట్టుకునే చెట్ల తోటలపై దృష్టి పెట్టాలని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు.

# నితీన్ నబీన్ నా బాస్: ప్రధాని మోడీ

**అమరావతి, పతాకం న్యూస్:** బిజెపి జాతీయ అధ్యక్షుడుగా నితీన్ నబీన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మోడీ నితీన్ నబీన్‌కి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీకి సంబంధించిన విషయాల్లో ఈ యువనేతే తమకు బాస్ అని మోడీ ప్రకటించారు. బిజెపి జాతీయ అధ్యక్షుడిగా ప్రకటించిన తర్వాత మంగళవారం న్యూఢిల్లీలోని బిజెపి ప్రధాన కార్యాలయంలో జరిగిన సభలో మోడీ ప్రసంగించారు. 45 ఏళ్ల నబీన్‌ను భారతదేశంలో గొప్ప మార్పును చూసిన తరానికి చెందిన మిలీనియల్‌గా మోడీ అభివర్ణించారు. పార్టీ విషయాల విషయానికొస్తే.. మనానియా (గౌరవనీయ) నితిన్ నబీన్ జీ.. నేను ఒక కార్మికుడిని.. మీరు నా బాస్' అని అన్నారు. ఇప్పుడు గౌరవనీయులైన నితీన్ నబీన్ జీ మా అందరికీ అధ్యక్షుడు. బిజెపిని నిర్వహించడం మాత్రమే బాధ్యత కాదు.. ఎన్‌డిఎ మిత్రపక్షాల మధ్య సమన్వయం చేసుకోవడంలో కూడా ఆయన కీలకంగా వ్యవహరించాలి' అని ఆయన అన్నారు. నబీన్ (తరువాయి 2వ పేజీలో)




పతాకం న్యూస్ APTEL/25/A2082 PATHAKAM NEWS TELEGU DAILY తెలుగు దినపత్రిక

ధర్మం కోసం పోరాటం చేస్తున్నా..
అవినీతి, అక్రమాలను బయటకు తీస్తున్నా..
పతాకం న్యూస్‌కు సహకరించగలరు

సంవత్సరం చందా రూ. 2000

PATHAKAM NEWS
State Bank of India
A/c No: 44576280686
IFSC:SBIN00021297
DUVVADA BRANCH

పతాకం న్యూస్
APTEL/25/A2082
PATHAKAM NEWS TELEGU DAILY
తెలుగు దినపత్రిక

# సంపాదకీయం

## 'సమానత' ఏదీ?

ఇప్పుడు అయిదు రాష్ట్రాలు శాసనసభల ఎన్నికలకు వెళ్లబోతున్నాయి గనక అందుకు సంబంధించిన విస్తృత దృశ్యాన్ని పరిశీలించవలసి వస్తున్నది. మనకున్న రిపబ్లిక్ రాజ్యాంగ కోణం నుంచి కూడా ఇది అవసరమవుతున్నది. మా పాఠకుల జ్ఞాపకాన్ని మరోసారి మేల్కొల్పవలసిన అవసరం కలుగుతున్నది. ఎందుకంటే హిందూత్వ ప్రేరిత ధ్వనుల మధ్య ఇప్పటికే మనమేదో హిందూ రాష్ట్రంలో ప్రవేశించినట్టే వాతావరణం సృష్టించబడుతున్నది. ఏమైనా ఎన్నికల ప్రజాస్వామ్యం ఇంకా పనిచేస్తూనే వుంది. అలాగే 1950 జనవరి 26న మొదలైన ప్రజాస్వామ్య లౌకిక వ్యవస్థ కూడా అప్పుడున్నంత బలమైన పునాదితోనే వుంది. మనకు ఇష్టమున్నా లేకున్నా ఎన్నికల గురించిన చర్చ రాజ్యాంగంలో రూపొందించుకున్న పరిధిలోనే జరగాల్సి వుంటుంది.ఎన్నికల వ్యవస్థ మొదటి నుంచి కూడా భారత దేశంలో సార్వత్రిక వయోజన ఓటింగు వుండాలని భావించింది. అప్పటికి అనేక యూరోపియన్? దేశాలలో పరిస్థితి అలా వుండేది కాదు కూడా. ఎన్నికల ద్వారా ప్రజాస్వామ్యం అంటే పార్లమెంటు కైనా, తమ తమ రాష్ట్రాల శాసనసభలకైనా ప్రాథమిక అవసరం అర్హులైన భారతీయులందరూ తమ ఓటుహక్కుతో తమ ప్రతినిధిని ఎన్నుకునే అవకాశముండాలి. ఈ విధమైన పద్ధతులలో మొత్తం ఎన్నికల ప్రక్రియకు ఆధ్వర్యం వహించే భారత ఎన్నికల సంఘం నిస్పాక్షికంగా వుండటం అత్యావశ్యకమైన అవసరం. ఈ కారణంగానే రాజ్యాంగం సమానఅవకాశం అని నొక్కి చెబుతోంది. మొదటి ఎన్నికలకు ఆధ్వర్యం వహించిన ఎన్నికల కమిషనర్ సుకుమార్ సేన్‌పై దృక్పథాన్ని నిజం చేయడానికి రెండు కీలక చర్యలు తీసుకున్నారు. అర్హులైన వారందరిపేర్లు ఓటర్? జాబితాలో వుంచే బాధ్యత ఎన్నికల సంఘంపైనే పెట్టడం తప్ప వ్యక్తిగతంగా ఆ ఓటరుకు వదిలేయలేదు. రెండవది భారత పౌరుడై వుండాలనే మరో అవసరం ఎన్నికల సంఘానికి సంబంధించినంతవరకూ తనిఖీ చేసి నిర్ధారించుకునే పని పెట్టుకోలేదు. ఒకానొక నిర్దిష్ట ఓటరు పౌరసత్వాన్ని మరో పౌరుడు (బహుశా ఇరుగుపొరుగు వారెవరైనా) సవాలు చేసిన సందర్భంలో మాత్రమే హోం శాఖ నిర్ధారించవలసి వుంటుందని భావించారు. ఇప్పుడు మనం ఈ పరిస్థితిని పూర్తిగా తలకిందులు చేసిన ప్రక్రియ మధ్యలో వున్నాం. రాజ్యాంగం 324, 326, 327 అధికరణాల కింద ఎన్నికల కమిషన్?కు విస్తారమైన అధికారాలు వున్నాయనే వాస్తవంతో విభేదించడం లేదు గానీ పౌర సత్వ నిర్ధారణ మాత్రం ఎ న్నికల సంఘానికి(ఇసిఐ)కి అప్పగించ బడలేదని చెప్పవలసి వుంటుంది. అయిదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలు జరగవలసిన తరుణంలో ఇసిఐ తనకు తానే పౌరసత్వ నిర్ధారణ బాధ్యత తీసుకోవడంతో ఈ పరిస్థితి తలకిందులుగా మారడం కనిపిస్తోంది. ఇసిఐకి విస్తార అధికారాలు వున్నప్పటికీ ఈ అధికారం మాత్రం లేదు. ఈఅంశం ఇంకా సుప్రీంకోర్టు విచారణలో వుంది. అత్యున్నత న్యాయస్థానం ఈ విషయంలో అంతిమంగా ఏమంటుం దనేది అలా వుంచితే మనం ఇప్పటి వరకూ జరిగిన దాని ప్రభావమేమిటన్నది చూడవచ్చు. 2025 జూన్ 24న బీహార్‌లో మొదలైన ప్రత్యేక ఓటర్ల పరిశీలన (స్పెషల్? ఇంటెన్సివ్ రివిజన్-సర్) ఓటరు జాబితాలో కొనసాగేలా చూసుకోవలసిన బాధ్యత ఓటరుపైకి బదలాయించింది. గతంలోవలె గాక ఇప్పుడు ఓటర్లు తమ అర్హత కోసం కొన్ని ఫారాలు భర్తీ చేయాల్సి వచ్చింది. 2003 ఎన్నికల జాబితాలో వారు గాని, వారి తలిదండ్రులలో ఎవరో ఒకరు గానీ వుండి వుండాలి. రాజ్యాంగం కల్పించిన ఒక హక్కును కాపాడుకోవడానికి గాను తమ అర్హత నిరూపించుకోవడం ఎంతపెను సవాలుగా తయారైందో బీహార్‌లో సర్ గురించి సాగిన తీవ్ర చర్చ విధితం చేసింది. సర్ ప్రక్రియ మొదలైన రోజుకంటే అది ముగిసేనాటికి 65 లక్షల ఓట్లు తొల గించబడటానికి కారణమైంది. ఇది ఒక విడ్డూరమైన తతంగంగా మారింది. సామూహిక తొలగింపులకు సాధ నమైంది. కొత్తగా చేర్చిన ఓట్ల సంఖ్య నామమాత్రం కావడంతో తొలగింపులు ఎంత ఎక్కువ సంఖ్యలో సాగాయంటే మొత్తంపైన ఓట్ల సంఖ్య విపరీతంగా తగ్గిపోయింది. ఇప్పుడు 12 రాష్ట్రాలలో సర్? తతంగం సాగుతున్నది గనక భారత పౌరుల ఓటింగు హక్కుకు మనం మరింత పెద ఉపద్రవం ఎదుర్కొంటున్నట్టు కనిపిస్తుంది. తొలుత ప్రచురించబడిన ఓటర్ల జాబితాలో తొలగింపుల తర్వాత మిగిలిన సంఖ్య 6.56 కోట్లు. ఈ తొలగింపు చాలా భారీగా జరిగినట్టు లెక్క. సగటున ఇప్పుడున్న ఓట్లలో 13.5 శాతం లేకుండా పోయాయి. ఆసక్తికరమైందేమంటే ఉత్తర ప్రదేశ్?లో అత్యధికంగా 2.89 కోట్ల ఓట్లు, తర్వాత స్థానంలోని తమిళనాడులో 90 లక్షల ఓట్లు తొలగించబడ్డాయి. ఈ ప్రక్రియ కూడా యుపిలో జరిగిన దానికి నకలుగానే తయారైంది. భారీ తొలగింపులు మొక్కుబడిగా అతి తక్కువ చేర్పింపులు. పోల్చి అధ్యయనాలు చేసినపుడు ఇసిఐ లెక్కలు, జనాభా లెక్కలకు పొంతన లేదని తేలింది.యుపి విషయం తీసుకుంటే గ్రామీణ ప్రాంతంలో మూడు కోట్ల ఓట్ల తేడా వచ్చింది. స్థానిక ఎన్నికలు నిర్వహించే రాష్ట్ర ఎన్నికల సంఘం పరిశీలనలో వెల్లడైన దానితో పోలిస్తే ఈ తేడా తేలింది, ఆ సంఘం కూడా రాజ్యాంగబద్ధమైందే మరి. అస్సాంలో పున:పరిశీలన ఫలితాలతో పోలిస్తే ఇక్కడ ఈ భారీ ఓట్ల హరింపు నమ్మశక్యం కానిదిగా కనిపిస్తుంది. అస్సాంలో జరిగింది సర్? కాదు. అస్సాంలో అసలు తొలగింపులే లేవు. కనుక సార్వత్రిక ఓటింగు హక్కుల కోణం నుంచి చూస్తే ఈ కసరత్తు కేవలం దారుణమైన సామూహిక ఓట్ల తొలగింపుల కోసమే చేపట్టినట్టు స్పష్టమవుతున్నది.

## విశాఖ భూములను పప్పు బెల్లాల్లా పంచారని అమర్‌నాథ్ ఆగ్రహం



**విశాఖపట్నం, పతాకం న్యూస్:** "అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లు చంద్రబాబు ఆంధ్రజ్యోతికి భూములు కేటాయించారు" అని వైసీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆరోపించారు. చంద్రబాబు పాలనలో ఏపీ ప్రజలు సంతోషంగా లేరని, వైసీపీ హయాంలో జరిగిన అభివృద్ధినే ఇప్పుడు కూటమి నేతలు దావోస్‌లో చెప్పుకుంటున్నారేమోనని ఎద్దేవా చేశారు. ఆంధ్రజ్యోతి సొంత సంస్థ కాబట్టి ఇష్టానుసారంగా భూములు కేటాయించారని ఆరోపించిన అమర్నాథ్?... తమ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే ఆ భూ కేటాయింపుపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. నిబంధనల ప్రకారం భూ కేటాయింపు జరపాలని కోర్టు చెప్పినా పట్టించుకోలేదని ఆరోపించారు. విశాఖ నగరంలో భూములను పప్పు బెల్లాల్లా పంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్, ఔటర్ రింగ్ రోడ్, హైదరాబాద్ నగరం, భోగాపురం ఎయిర్ పోర్ట్ వంటి ప్రాజెక్టులను తనవేనని చంద్రబాబు చెప్పుకోవడం క్రెడిట్ చోరీకేనని అన్నారు. దావోస్ పర్యటన చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్‌తో కాకుండా టీడీపీ బ్యాండ్ మేళంతో జరిగిందని, అక్కడికి వెళ్లి రాజకీయ ప్రచారమే చేస్తున్నారని వ్యాఖ్యానించారు. కోట్ల రూపాయలు ఖర్చు చేసి దావోస్ వెళ్లి సొంత డప్పు కొట్టుకోవడం రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌కు నష్టం అని అన్నారు. వైఎస్ కుటుంబంపై మాట్లాడే అర్హత టీడీపీ నేతలకు లేదని, ఎన్టీఆర్ పేరుతోనే వారు రాజకీయంగా నిలబడ్డారని విమర్శించారు. గతంలో చేసిన వ్యాఖ్యలను వక్రీకరించారని చెబుతూ, వాటిని నిరూపిస్తే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు.

## ఎస్సీ ఎస్టీల పారిశ్రామిక రాయితీల విడుదల కోరుతూ ధర్నా



**గుంటూరు, పతాకం న్యూస్:** ఎస్సీ ఎస్టీల పారిశ్రామిక రాయితీల విడుదల చేయాలని కోరుతూ మంగళవారం మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయం వద్ద ఎస్సీ ఎస్టీ పారిశ్రామిక రాయితీల జాయింట్ యాక్షన్ కమిటీ, ఎస్సీ ఎస్టీ ఎంటర్ ప్రేన్యూరు ఇన్సెంటివ్స్ జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కె సత్యనారాయణమ్మ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఎస్సీ ఎస్టీల పారిశ్రామిక రాయితీల కోసం పలు విధాలుగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని చెప్పారు. ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఏదో ఒక విధంగా మభ్యపెడుతూ వస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తల పట్ల వివక్షత చూపుతున్నారని విమర్శించారు. గత సంవత్సరం ఆగస్టు నుండి ఇప్పటివరకు మూడుసార్లు సచివాలయం ముట్టడి, మంగళగిరిలోని ఏపిఐఐసి కార్యాలయం వద్ద పలుదఫాలుగా ధర్నాలు, గత డిసెంబర్? 6 నుంచి 13వ తేదీ వరకు 8 రోజులు పాటు నిరసన దీక్షలు చేయడం జరిగిందని చెప్పారు. గత నెల 13వ తేదీన రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్? ఇచ్చిన హామీని కూడా నెరవేర్చలేక పోయారని విమర్శించారు. సంక్రాంతికి రాయితీలు ఇస్తామని మంత్రి భరత్? ఆర్భాటంగా ప్రకటించి మాట తప్పారని అన్నారు. ఈసారి రాయితీలు విడుదల చేసేంతవరకు ఈ ధర్నా కార్యక్రమం కొనసాగించడం జరుగుతుందని, రాయితీలు పొందవలసిన ప్రతి పారిశ్రామికవేత్త ఈ ధర్నాలో పాల్గొంటారని, రాష్ట్ర నలుమూలల నుంచి ఈ ధర్నాకు ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలు వస్తున్నారని తెలిపారు. జాయింట్ సెక్రెటరీ పి నాగ కుమార్ మాట్లాడుతూ 100 శాతం రాయితీలు పొందే వరకు ఇక్కడే ఉంటామని అన్నారు. ధర్నా చేసుకోవడానికి కనీసం పోలీసులు టెంట్ కూడా వేసుకోనీయకుండా అడ్డుకోవడం దారుణమని అన్నారు. ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలకు రావలసిన రాయితీలు మాత్రమే తాము అడుగుతున్నామని అన్నారు. తమ ప్రాణాలు పోయినా సరే ఇక్కడే ఉండి సాధించుకుంటామని చెప్పారు. అధికారులు మాత్రం స్పందించడం లేదని విమర్శించారు. రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. రుణాలకు నెలవారి చెల్లింపులు కూడా బ్యాంకులకు చెల్లించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకు అధికారులు తమ వాహనాలను సీజ్ చేస్తున్నారని అన్నారు. గత్యంతరం లేని తరుణంలో ఇక్కడకు వచ్చి ఆందోళన చేస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి రాయితీలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 1200 కోట్ల రూపాయలు రావాల్సి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ సెక్రెటరీ ఈ హానర్ బాబు, జేఏసీ నాయకులు జంగా త్రిమూర్తులు, పి నాగలక్ష్మి, ఎం బిందు, వి భక్తవత్సలం, వి నీరజ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణదేవిపేటలో చైల్డ్ హుడ్ గ్రూప్ ఆత్మీయ సమ్మేళనం

**గొలుగొండ, పతాకం న్యూస్:** చిన్ననాటి మధుర స్మృతులు, పాఠశాల నాటి స్నేహానుబంధాలు వెలకట్టలేనివని గొలుగొండ మండల కృష్ణదేవిపేట హైస్కూల్ పూర్వ విద్యార్థులు చాటిచెప్పారు. గత 21 సంవత్సరాలుగా ఒకే పాఠశాలలో చదివిన మిత్రులంతా ఏటా కలుసుకుంటూ,ఒకరికొకరు ఆత్మీయ అనురాగాలను పంచుకోవడంలో ఉన్న ఆనందం మరువలేనిదని వారు స్మరించుకున్నారు. మంగళవారం కృష్ణదేవిపేట తీర్థ మహోత్సవం సందర్భంగా స్థానిక అల్లూరి సీతారామరాజు స్మారక పార్కులో చైల్డ్ హుడ్ గ్రూప్ సభ్యులు ఆత్మీయంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సభ్యులంతా ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని,తమ ఉద్యోగ, కుటుంబ మరియు ఆరోగ్య సమాచారాలను అడిగి తెలుసుకున్నారు. దాదాపు సభ్యులంతా 60 ఏళ్ల వయస్సు దాటిన వారే అయినప్పటికీ, గత రెండు దశాబ్దాలుగా గ్రూపు సభ్యులు ఏకగ్రీవంగా తీసుకుంటున్న నిర్ణయాలతో సామాజిక సేవా కార్యక్రమాల్లో అగ్రగామిగా నిలుస్తున్నారు. ఆపదలో ఉన్న వారికి ఆర్థిక తోడ్పాటు అందించడంతో పాటు,ఇటీవల స్థానిక హైస్కూల్ విద్యార్థుల క్రీడల ప్రోత్సాహకాలకు,అల్లూరి విగ్రహ ఏర్పాటుకు సహకారం అందించడం ద్వారా ఈ గ్రూపునకు జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు లభించిందని సీనియర్ సభ్యులు దలే సత్యనారాయణ,లింగి అర్జునరావు,సంఘ అధ్యక్ష కార్యదర్శులు పోతల శ్రీరామ్మూర్తి,చైతన్య బాబు తదితరులు కొనియాడారు.

## కల్తీ మద్యం కేసులో
# జోగి సోదరులకు బెయిల్



**విజయవాడ, పతాకం న్యూస్:** ఏపీ కల్తీ మద్యం తయారీ కేసులో మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత జోగి రమేశ్, ఆయన సోదరుడు జోగి రాముకు విజయవాడ కోర్టు మంగళవారం బెయిల్ మంజూరు చేసింది. 6వ ాజీవీఖీజ కోర్టు భవానీపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులో వీరిద్దరికి బెయిల్ మంజూరు చేసింది. జోగి రమేశ్, జోగి రాము.. భవానీపురంలో నకిలీ మద్యం తయారీ కేసులో నిందితులుగా ఉన్నారు. వీరిద్దరూ విజయవాడ జిల్లా జైల్లో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. ఈ కేసులో ఏ18గా జోగి రమేశ్, ఏ19గా జోగి రాము పేర్లు ఉన్నాయి. అయితే.. ములకల చెరువు కేసులో ఇంకా జోగి రమేశ్‌కు బెయిల్ రాలేదు. దీంతో జైల్లోనే జోగి సోదరులు ఇంకా జైల్లోనే ఉండనున్నారు. అంతకుముందు.. జోగి రమేశ్‌ను విజయవాడ జిల్లా జైలు నుంచి చెయ్యి నొప్పి కారణంగా ఆస్పత్రికి తరలించాల్సి వచ్చింది. వైద్య పరీక్షల అనంతరం ఆయన్ను తిరిగి విజయవాడ జైలుకు తరలించారు. నకిలీ మద్యం తయారీకి సంబంధించి జోగి రమేశ్?పై తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో జోగి సోదరులను నిందితులుగా పోలీసులు చేర్చారు. ప్రాథమిక విచారణలో భాగంగా ఎక్సైజ్, పోలీస్ శాఖ అధికారులు జోగి సోదరులను విచారించారు. ఈ విచారణలో పలు కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. ఈ విచారణ ఆధారంగా పోలీసులు.. దర్యాప్తు ముమ్మరం చేశారు.

## ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకుందాం..



**నర్సీపట్నం, పతాకం న్యూస్:** నర్సీపట్నం సిపిఎం కార్యాలయంలో ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు మాట్లాడుతూ, దేశంలో సుమారు 8 కోట్ల గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిస్తున్న ఈ పథకాన్ని రద్దు చేయడం ప్రజల జీవనాధారాన్ని దెబ్బతీయడమేనని అన్నారు. 2004లో వామపక్షాల చొరవతో అమలులోకి వచ్చిన ఉపాధి హామీ పథకం గ్రామీణ పేదలకు 100 రోజుల పని హక్కును కల్పించిందని గుర్తు చేశారు. ఈ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఎక్కువ ప్రయోజనం చేకూరిందని, కరోనా సమయంలో మరియు కరువు పరిస్థితుల్లో పేదల బ్రతుకుకు ఇది భరోసాగా నిలిచిందన్నారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిధులు తగ్గించి పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తోందని, ఇప్పటికీ వేల కోట్ల బకాయిలు ఉన్నాయని విమర్శించారు. కొత్త చట్టం ద్వారా రాష్ట్రాలపై భారం మోపి, నిధులున్నంతవరకే పని అన్న నిబంధన తీసుకురావడం ద్వారా పథకాన్ని రద్దు చేయాలన్నదే కేంద్ర ఉద్దేశమని తెలిపారు. ఉపాధి హామీ పథకాన్ని కాపాడేందుకు కార్మికులు, పేదలు ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు షాపిరెడ్డి నారాయణమూర్తి, కేవీ సూర్యప్రభ, కె. ప్రసన్న, గంగరాజు, కన్నబాబు పాల్గొన్నారు.

(మొదటిపేజీ తరువాయి)

## మారుస్తున్నాం: చంద్రబాబు

విజ్ఞప్తి చేసారు. ఏపీకి మించిన అత్యుత్తమ పెట్టుబడుల గమ్యస్థానం మరొకటి లేదని ఏపీ పారిశ్రామికవేత్తలకు అతిపెద్ద మార్కెట్ అవుతుందని స్పష్టం చేశారు. నేషన్ ఫస్ట్ అనే స్ఫూర్తిని చాటేలా: ప్రపంచ ఆర్థిక సదస్సులో పార్టనర్ విత్ ఇండియా పేరిట ఏర్పాటు చేసిన ఇండియా లాంజ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు ప్రహ్లాద్ జోషి, రామ్మోహన్ నాయుడు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్, ఝార్ఖండ్ సీఎం హేమంత్ సొరేన్, గుజరాత్ ఉపముఖ్యమంత్రి హర్ష్ రమేశ్ కుమార్ సంఘవి, కేరళ మంత్రి పి.రాజీవ్, యూపీ మంత్రి సురేశ్ కుమార్ ఖన్నా, తెలంగాణా మంత్రి డి.శ్రీధర్ బాబు లు హాజరయ్యారు. అంతర్జాతీయ జాతీయ వేదిక ప్రపంచ ఆర్థిక సదస్సులో నేషన్ ఫస్ట్ అనే స్ఫూర్తిని చాటేలా ఇండియా లాంజ్ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. టీమ్ ఇండియాగా ఒకే వేదిక పైకి వచ్చి వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు ఐక్యతను చాటి చెప్పారు. యూఏఈకి చెందిన సుమారు 40 సంస్థలు: ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ రంగంతో కలిసి పనిచేసేందుకు యూఏఈ అంగీకారం తెలిపింది. దావోస్ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు అరబ్ ఎమిరేట్స్ ఆర్థిక, పర్యాటకశాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మార్రీతో భేటీ అయ్యారు. ఏపీలో దుబాయ్ ఫుడ్ క్లస్టర్? ఏర్పాటు సహా ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై చర్చించారు. యూఏఈకి చెందిన సుమారు 40 సంస్థలు ఏపీలో ఏర్పాటు చేసేలా తోడ్పాటు అందిస్తామని మార్రీ తెలిపారు. ఆహార భద్రత, లాజిస్టిక్స్, పోర్ట్ ఆధారిత పరిశ్రమలు, పునరుత్పాదకశక్తి, పట్టణాభివృద్ధి, పర్యాటకం, మౌలిక వసతుల రంగాల్లో పెట్టుబడుల అవకాశాలను అల్ మార్రీకి సీఎం చంద్రబాబు వివరించారు. యూఏఈకి చెందిన షరాఫ్ గ్రూప్లో ఏపీలో మల్టీ మోడల్ లాజిస్టిక్స్ పార్క్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనపై చర్చ జరిగింది. లైట్ గేజ్ స్టీల్ ఫ్రేమింగ్ సాంకేతికతతో అమరావతిలో ఆధునిక నిర్మాణ యూనిట్ ఏర్పాటు, డీపీ వరల్డ్?తో కలిసి పెద్ద స్థాయి పోర్ట్ టెర్మినల్స్, లాజిస్టిక్స్ మౌలిక వసతుల అభివృద్ధి కోసం పని చేయనున్నారు. విశాఖలో లూలూ గ్రూప్ మెగా షాపింగ్ మాల్ నిర్మాణం పైనా చర్చించారు. యూఏఈతో వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా ఏపీలో పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు, ఎగుమతులు మరింత వేగంగా పెరుగుతాయని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రులు లోకేశ్, టీజీ భరత్ పాల్గొన్నారు.

## నితీన్ నబీన్ నా బాస్ : ప్రధాని మోడీ

చిన్నతనంలో రేడియోలో వార్తలు వినే యుగానికి చెందినవారని, ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించడంలో బాగా ప్రావీణ్యం సంపాదించారని ప్రధాని అన్నారు. నితీన్‌కి యువశక్తి, అపారమైన అనుభవం రెండూ ఉన్నాయి అని మోడీ ప్రశంసించారు. కాగా, అటల్ బిహారి వాజ్‌పేయి, లాల్ కృష్ణ అద్వానీ, మురళీ మనోహర్ జోషిల నాయకత్వంలో బిజెపి జీరో నుండి శిఖరాగ్ర ప్రయాణాన్ని చూసింది. ఈ శతాబ్దంలో వెంకయ్యనాయుడు, నితీన్ గడ్కారీ వంటి నాయకులు మా సీనియర్ సహచరులతో కలిసి సంస్థను విస్తరించారు. రాజ్‌నాథ్‌జీ నాయకత్వంలో మొదటిసారిగా బిజెపి సొంతంగా పూర్తి మెజారిటీని సాధించింది. ఆ తర్వాత అమిత్ షా నాయకత్వంలో బిజెపి అనేక రాష్ట్రాల్లో ప్రభుత్వాలను ఏర్పాటు చేసి, వరుసగా రెండోసారి కేంద్రంలోకి అధికారంలోకి వచ్చింది. బిజెపి నడ్డా నేతృత్వంలో పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు బిజెపి బలం పెరిగింది అని ప్రధాని మోడీ అన్నారు.

# బోనస్ ఇవ్వాలంటూ రోడ్డెక్కిన చెన్నై షాపింగ్ మాల్ ఉద్యోగులు



**విశాఖపట్నం, పతాకం న్యూస్:** విశాఖ మెయిన్ రోడ్డులో ఉన్న చెన్నై షాపింగ్ మాల్ ఉద్యోగులు మంగళవారం వారి విధులు బహిష్కరించి షాపింగ్ మాల్ ఎదుట పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. సంక్రాంతి సందర్భంగా యాజమాన్యం ఇవ్వాల్సిన బోనస్ నేటి వరకు చెల్లించలేదంటూ నిరసనగా, ఉద్యోగులంతా ఒక్కసారిగా ఆందోళనకు దిగడంతో, డాబా గార్డెన్స్ మెయిన్ రోడ్డులో రాకపోకలకు ఇబ్బంది కలిగింది. వందలాదిమంది ఉద్యోగులు ఆందోళన చేపట్టారు. తక్షణం బోనస్ చెల్లించాలని, ఉద్యోగులపై కక్ష సాధింపు చర్యలు విడనాడాలని, రోజుకు ఎనిమిది గంటలు మాత్రమే పని విధానం ఉండాలని, పని ఒత్తిడి తగ్గించాలని పెద్దపెట్టున నినాదాలు చేశారు.

ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిరసన కార్యక్రమం జరిగింది. దీంతో చెన్నై షాపింగ్ మాల్ విశాఖపట్నం మేనేజర్ వెంకటేశ్వరరావు, ఆందోళనకారులతో మాట్లాడుతూ బోనస్ చెల్లింపులో జాప్యం జరిగిన విషయం యదార్ధమన్నారు. మూడు రోజుల్లో బోనస్ చెల్లించే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఉద్యోగుల ఇతర సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి, పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో, ఉద్యోగులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్న కొంతమంది ఉద్యోగులను ప్రత్యేకంగా షాపింగ్ మాల్ సెల్లార్‌లో ఉన్న కార్యాలయానికి తీసుకెళ్లి వారితో సంప్రదింపులు జరిపారు.

# ఘనంగా విశాఖ డైయిరీ ఛైర్మన్ ఆడారి ఆనంద్ జన్మదిన వేడుకలు



**గోపాలపట్నం, పతాకం న్యూస్:** విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, విశాఖ పచ్చిమ నియాజకవర్గ సీనియర్ నేత దొడ్డి కిరణ్, ఎలమంచిలిలో ఉన్న ఆడారి ఆనంద్ తననివాసంలో వైసిపి నేత వెళ్లి విశాఖ డైరీ చైర్మన్‌కి జన్మదిన విషెస్ చెప్పిన వైసీపీ సీనియర్ నేత దొడ్డి కిరణ్ తో పాటు పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

# విశాఖ ఉత్సవ్‌లో స్థానిక కళాకారులకు అవకాశం కల్పించాలి..జిల్లా కలెక్టర్‌కు స్పీకర్ అయ్యన్న లేఖ



**నర్సీపట్నం, పతాకం న్యూస్:** ఈ నెల 23వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ప్రతిష్టాత్మక 'విశాఖ ఉత్సవ్' వేడుకల్లో స్థానిక కళాకా రులకు తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కోరారు. ఈ మేరకు ఆయన విశాఖపట్నం జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశారు. విశాఖ ఉత్సవ్ నిర్వహణ పట్ల హర్షం వ్యక్తం చేసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు, గతంలో నిర్వహించిన ఉత్సవాల్లో జిల్లా యంత్రాంగం స్థానిక కళాకారులను ప్రోత్సహిస్తూ వారికి ప్రాధాన్యతనిచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. నిన్న ఆదివారం స్థానిక కళాకారులు తనను కలిసి, ఉత్సవాల్లో తమ కళలను ప్రదర్శించేందుకు అవకాశం కల్పించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించినట్లు ఆయన లేఖలో పేర్కొన్నారు. వేలాది మంది కళాకారులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, కళాకారుల అభ్యర్థన సమంజసమని స్పీకర్ అభిప్రాయపడ్డారు. ప్రధాన వేదిక వద్ద అవకాశం కల్పించడం సాధ్యంకాకపోయినా, ఉత్సవాల సందర్భంగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసే ఇతర వేదికల వద్దనైనా స్థానిక కళాకారులకు అవకాశం కల్పిస్తే ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని సూచించారు. కళాకారులు సమర్పించిన వినతిపత్రాన్ని పరిశీలించి, గతంలో మాదిరిగానే వారికి తగిన ప్రాధాన్యతనిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను స్పీకర్ అయ్యన్నపాత్రుడు కోరారు.

# పరవాడలో మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల**




**పరవాడ, పతాకం న్యూస్:** మండల కేంద్రమైన పరవాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు, పెందుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరవాడ మండలంలో జరగవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై, సమస్యలపై ఆయా పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు లేఖలు ద్వారా ఎంపీడీవోకి అందజేయవచ్చని తెలిపారు. తద్వారా అందిన ఈ పిటీషన్లను సంబంధిత అధికారులకు పంపించి ఎస్టిమేషన్లు వేయించి, త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. అలాగే అన్ని శాఖల నుంచి నిధులు సమకూర్చుకొని, మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రజాప్రతినిధులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు ఒకే తాటిపై నడిచి మండలాన్ని అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎమ్మార్వో, జడ్పిటిసి, ఎంపిటీసీలు, సర్పంచులు, వైస్ ఎంపీపీ, మండల అధ్యక్షులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# వెంకటనగరం గ్రామంలో పశు ఆరోగ్య శిబిరం



**అడ్డతీగల, పతాకం న్యూస్:** పోలవరం జిల్లా రంపచోడవరం డివిజన్ అడ్డతీగల మండలం బొడ్లంక పంచాయతీ వెంకటనగరం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. పశువులకు ఇన్సూరెన్స్ తప్పనిసరిగా చేయించుకోవాలని డాక్టర్ తరుణ్ కుమార్ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ తెలిపారు. ఈ కార్యక్రమంలోఅడ్డతీగల ఏరియా హాస్పిటల్ డాక్టర్ బి. రవి అసిస్టెంట్ డైరెక్టర్ , టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు కట్రూ రాఘవ, గొర్లె నిశాంత్ ,వెటర్నరీ అసిస్టెంట్ గంగాధర్, గ్రామస్తులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ నాయకత్వ లక్షణాలను పెంచుకోవాలి





**మల్కాపురం, పతాకం న్యూస్:** ప్రతి ఒక్కరూ నాయకులుగా ఎదగడానికి మంచి అవకాశం ప్రతి పని పట్ల బాధ్యత వహించాలని, ముఖ్యమైన లక్ష్యాలను ముందుగానే దృష్టిలో పెట్టుకొని పని ప్రారంభించి అత్యంత ప్రధానమైన పనులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సెయింట్ ఆన్స్ సొసైటీ ఎడ్యుకేషనల్ జనరల్ కౌన్సిలర్ సిస్టర్ రోస్ మిన్ అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాల పనితీరును పరిశీలించడానికి వచ్చిన సెయింట్ ఆన్స్ సొసైటీ జాతీయ కమిటీకి అధ్యక్షత వహించిన ఆమె మాట్లాడుతూ - నాయకులు అందరికీ లాభం కలిగేలా పనిచేయాలని, ఇతరులను సక్రమంగా అర్థం చేసుకోవాలని, అందరి సహకారంతో పనిచేయాలని, నైపుణ్యాలకు నిరంతరం పదును పెట్టుకోవాలని అన్నారు.ప్రతి విషయశీను అత్యంత ప్రతిభావంతులగా లక్షణాలుగా ప్రముఖ విద్యావేత్త స్టీఫెన్ కోవి తెలియచేసారు.ఈ కమిటీకి సిస్టర్ ఆశ జార్జ్, సిస్టర్ విజయ ఆన్, సిస్టర్ హేమ తదితరులు సారధ్యం వహించారు. వీరు అధ్యాపకులను, విద్యార్థినులను, విద్యార్థినుల తల్లితండ్రులను, సహాయక సిబ్బందిని విడివిడిగా కలిసి, కళాశాల పనితీరును అంచనా వేశారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీరందరినీ సెయింట్ ఆన్స్ కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ క్యాస్లిన్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి మరియు సీనియర్ అధ్యాపకులు ఘనంగా సత్కరించారు.

# పెందుర్తి మండలం ఎంపీపీ పై అవిశ్వాస తీర్మానం

**ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు**



**పరవాడ, పతాకం న్యూస్:** పెందుర్తి మండల ఎంపీపీ మధపాడ నాగమణిపై విశాఖ కలెక్టర్ ఆఫీసులో పెందుర్తి శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు ఆధ్వర్యంలో పెందుర్తి మండల పరిషత్ ఎంపీటీసీ సభ్యులు కలిసి అవిశ్వాస తీర్మానం పత్రాలను ఆర్డీవో సుధాసాగర్ కి అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత అభివృద్ధికి సహకరించకుండా ఉన్న ఎంపీపీ పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టామని, 8 నెలలు మాత్రమే సమయం ఉన్నప్పటికీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడంలో భాగంగా ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టక తప్పలేదని, గత నాలుగు ఏళ్లలో జరగని అభివృద్ధిని ఎనిమిది నెలల కాలంలో చేసి చూపించి పెందుర్తి మండలానికి ఈ కాలాన్ని స్వర్ణ యుగముగా అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి మండలం ఆయా గ్రామాల సెగ్మెంట్లకు సంబంధించిన ఎంపీటీసీలు, భారతీయ జనతా పార్టీ నియోజవర్గ కన్వీనర్ గొర్లి రామునాయుడు, పెందుర్తి పి ఎస్ ఎస్ చైర్మన్ అయితే సింహాచలం, జనసేన మండల పార్టీ అధ్యక్షులు కొరుపోలు రామానాయుడు, భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షులు ముదపాక శివ, తెలుగుదేశం పార్టీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు కరక దేముడు, సీనియర్ నాయకులు రాజా సుధాకర్ , కరణం కనకారావు, దాట్ల మధు, ముక్కు రవి సుందర్, గండ్రెడ్డి నగేష్, దొడ్డి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌బీఐ జీవిత బీమా ఖాతాదారులకు సదవకాశం

**గంగవరం, పతాకం న్యూస్:** పోలవరం జిల్లా గంగవరం మండలం ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి యోజనతో ఖాతాదారులకు అందరికీ జీవిత బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నామని వాటిని సద్వినియోగం చేసుకోవాలని గంగవరం ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ వెంకటరత్నం క్యాష్ ఆఫీసర్ శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఎస్బిఐ వద్ద ఖాతాదారులకు భారతీయ స్టేట్ బ్యాంక్ ద్వారా కల్పిస్తున్న ఇన్సూరెన్స్ అటల్ పెన్షన్ యోజన పథకాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఖాతాదారుడు ప్రమాద బీమా, జీవిత బీమా లను అత్యంత తక్కువ ప్రీమియం సొమ్ముతో పొందవచ్చని సూచించారు.

# మత్స్యకార సముదాయాల్లో క్రీడా ప్రతిభను ప్రోత్సహించేందుకు అదానీ గంగావరం పోర్టు ఆధ్వర్యంలో 'అదానీ రూరల్ స్పోర్ట్స్' కార్యక్రమం



**విశాఖపట్నం, పతాకం న్యూస్:** అదానీ గంగవరం పోర్టు, అదానీ ఫౌండేషన్ ద్వారా దాని కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) కార్యక్రమాల కింద, మత్స్యకార సమాజంలోని యువ ప్రతిభను పెంపొందిం చడం మరియు ఛాంపియన్లను గుర్తించడం లక్ష్యంగా అదానీ గ్రామీణ క్రీడా కార్యక్ర మాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ క్రీడా కార్యక్రమంలో వాలీబాల్, క్రికెట్, బ్యాడ్మింటన్ మరియు బాక్సింగ్ వంటి పోటీలు గంగవరం మరియు దిబ్బపాలెం గ్రామాలలో జరిగాయి. ఈ కార్యక్రమాన్ని పెదగంట్యాడలోని పోలీస్ న్యూ పోర్ట్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కామేశ్వర రావు, సి ఎస్ ఆర్ హెడ్ రమేష్ బాబు, గ్రామ ప్రతినిధులు మరియు కమ్యూనిటీ నాయకులు ప్రారంభించారు. గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడం మరియు స్థానిక ప్రతిభను వెలిగించుకోవడానికి వేదికలను సృష్టించడం కోసం గ్రామ ప్రతినిధులు, కమ్యూనిటీ నాయకులు మరియు క్రీడాకారులు అదానీ పరివార్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్య అతిథి పాల్గొనేవారిని ఉద్దేశించి మాట్లాడుతూ, "క్రమశిక్షణ అనేది అన్ని క్రీడా సిబ్బందికి అత్యంత ముఖ్యమైన లక్షణం. ఇది క్రీడలలో రాణించడంలో మీకు సహాయపడటమే కాకుండా వివిధ రంగాలలో అవకాశాలను పొందడంలో కీలక పాత్ర పోషిస్తుంది" అని అన్నారు. ఈ సందర్భంగా అదానీ గంగవరం పోర్ట్ లిమిటెడ్ మేనేజ్‌మెంట్ మాట్లాడుతూ, "క్రీడలు సమాజాలను ఏకం చేసే మరియు శక్తివంతం చేసే శక్తిని కలిగి ఉన్నాయని మేము విశ్వసిస్తున్నాము. మా కొనసాగుతున్న సీస్సార్ కార్యక్రమాల ద్వారా, వ్యక్తుల శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా, జట్టుకృషిని మరియు సామాజిక సామరస్యాన్ని పెంపొందించే సానుకూల వాతావరణాన్ని కూడా సృష్టించడం మా లక్ష్యం. ఈ చొరవ సమాజ అభివృద్ధి, యువత సాధికారత మరియు సమగ్ర శ్రేయస్సు పట్ల అదానీ ఫౌండేషన్ యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుంది, సమ్మిళిత వృద్ధి మరియు భాగస్వామ్య పురోగతి అనే దాని దృష్టిని బలోపేతం చేస్తుందన్నారు.

# గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి: కోటేశ్వరరావు



**పరవాడ, పతాకం న్యూస్:** మండల కేంద్రమైన పరవాడలో ఉపాధి హామీ కార్మికులతో సిపిఎం ఆధ్వర్యంలో ఉపాధి హామీ చట్టాన్ని పునర్దించాలని డిమాండ్ చేస్తూ గోడ పత్రిక ఆవిష్కరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధిని దెబ్బ కొట్టే కొత్త చట్టాన్ని వ్యతిరేకించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈనెల 18 నుండి 21 వరకు గ్రామీణ ఉపాధి హామీ కార్మికుల చట్టాన్ని మార్పును వ్యతిరేకిస్తూ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కోటేశ్వరరావు తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కూలీలకు రుతుదారులకు ఆకలి చావుల నివారణకు వలసలు తగ్గించడానికి తోడ్పడిన 2005 మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని మోడీ ప్రభుత్వం రద్దు చేస్తుందని ఈ విధానాన్ని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన కొత్త చట్టం ఉపాధి హామీ కార్మికుల హక్కును దెబ్బతీస్తుందని అన్నారు. ఈ పథకం అమలు కోసం గ్రామ గ్రామాన ప్రజలను ఇంటింటికి సిపిఎం నాయకులు కార్యకర్తలు, కూలీలు, రైతులతో పాటు కార్మికులు, విద్యార్థులు, యువకులు, మహిళలు ను మోడీ తెచ్చిన ఈ కొత్త చట్టానికి వ్యతిరేకంగా జరుగు ఉద్యమంలో భాగస్వామం చేస్తామని కోటేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో గనిశెట్టి సత్యనారాయణ, పార్వతి, సన్యాసిరావు, అప్పారావు, రామలక్ష్మి, సన్యాసమ్మ, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సంక్షేమానికి కృషి



**శ్రీకాకుళం, పతాకం న్యూస్:** అంగన్‌వాడీ వ్యవస్థ బలోపేతంతోపాటు, గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు వరంలా గ్రాట్యుటీ కల్పించిన ఏకైక ప్రభుత్వం తమదేనని ఉద్ఘాటించారు. శ్రీకాకుళంలో ఐసీడీఎస్ పరిధి అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. 'అంగన్‌వాడీ సిబ్బంది సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. రాష్ట్రవ్యాప్తంగా 55,706 అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నాం. 5 వేల మినీ అంగన్‌వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్‌వాడీలుగా మారుస్తూ కీలక నిర్ణయం తీసుకున్నాం. అక్కడ పనిచేస్తున్న వారికి టీచర్లుగా పదోన్నతి కల్పిస్తాం. త్వరలోనే 5 వేల మంది ఆయాలను నియమిస్తాం. ఇంకా 2వేల మినీ అంగన్‌వాడీల్లో పదోతరగతి ఉత్తీర్ణత కాని సిబ్బంది ఉన్నారు. వారంతా ఏడాదిలోపు ఉత్తీర్ణత సాధిస్తే.. వారికి కూడా టీచర్లుగా పదోన్నతి కల్పిస్తాం. జిల్లాలోని 850 అంగన్‌వాడీ కేంద్రాలకు ఆర్వో ప్లాంట్లు, మరుగుదొడ్ల మంజూరు చేశాం. పిల్లల్లో పరిశుభ్రత అలవాటు చేసేందుకు 'ఉత్సాహం' అనే ప్రత్యేక కార్యక్రమం చేపట్టాం. పిల్లల కోసం టీవీలు, కూర్చోవడానికి చిన్న కుర్చీలు, ఆటవస్తువులు సమకూర్చాం. టీచర్లపై పనిభారాన్ని తగ్గించేలా యాప్‌లను కుదించాం. స్మార్ట్‌ఫోన్లు సైతం పంపిణీ చేశామ'ని తెలిపారు.

## అద్దె భవనాలతో సిబ్బందికి అగచాట్లు



**టెక్కలి, పతాకం న్యూస్:** టెక్కలిలోని పలుప్రభుత్వ శాఖల కార్యాలయాలు అద్దెభవనాల్లో కొనసాగుతున్నాయి. నెలవారీ వేలాది రూపాయలు అద్దె చెల్లిస్తున్నా సరిపడ వసతులు లేకపోవడంతో సిబ్బంది, పనులపై వచ్చే వారు ఇబ్బందిపడుతున్నారు. ఈనేప థ్యంలో ప్రభుత్వ ఖజానాకు కూడా గండిపడుతోంది. ఎక్సైజ్?, గనులుభూగర్భశాఖ, ఐసీడీఎస్, కార్మిక, గణాంక శాఖకార్యాలయాలు, కోఆపరేటివ్? సహకార రిజిస్ట్రార్ కార్యాలయంతోపాటు ఎన్టీఆర్ కాలనీలో సచివాలయం తదితర ప్రభుత్వశాఖలు అద్దెభవనాల్లో నిర్వహిస్తు న్నారు. ఇప్పటికే పలుప్రభుత్వశాఖలకు మంత్రి కింజ రాపు అచ్చెంనాయుడు భవనాలునిర్మించేందుకు చర్యలు తీసుకోగా, మరికొన్ని శాఖలకు మాత్రమే సొంత భవ నాల సమస్య నెలకొంది. 1994లో ఎన్టీరామారావు టెక్క లి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత అన్ని ప్రభుత్వ కార్యాల యాలు ఒకేచోటఉండేలా నిర్మించాలని చేసిన ప్రతిపాదనలు అటకెక్కాయి. ఆ తర్వాత పాత జిల్లా కేంద్రాసుప త్రి, వంశధార కార్యాలయం దరి కొత్తగా నిర్మాణాలు చేపట్టడంతో పాత ఆసుపత్రికి చెందిన పలుభవనాలు పలుప్రభుత్వశాఖలకు కేటాయించేందుకు మంత్రి అచ్చె న్నాయుడు ఆదేశాల మేరకు ప్రయత్నాలుజరిగాయి. అయితే అవసరమైన నిర్మాణాలకు వ్యయం పెరుగు తుందని భావించి పాత ఆసుపత్రిభవనాలు విడిచిపె ట్టేశారు. దీంతో పలు ప్రభుత్వ శాఖలు అద్దె ప్రాతిపది కన ప్రైవేటు భవనాల్లో కొనసాగుతున్నాయి. టెక్కలిలో కొత్తగా పలుప్రభుత్వ కార్యాలయాల నిర్మా ణాలు చేప డితేనే అద్దెకార్యాలయాల సమస్య అధిగమించే వీలుం టుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## రోలుగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2026 క్వాలిఫైయింగ్ పరీక్షలు



**రోలుగుంట, పతాకం న్యూస్:** అనకాపల్లి జిల్లా రోలుగుంట లో ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ బోర్డు ఆదేశాల మేరకు రోలుగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఐ పి ఇ-2026కు సంబంధించి రెండు క్వాలిఫైయింగ్ పరీక్షలు నిర్వహించబడ తాయి. ప్రిన్సిపాల్ ఎం. అప్పలరాజు విద్యార్థులం దరినీ తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు. ఈ పరీక్షల వివరాలను ప్రిన్సిపాల్ కార్యాలయం నుండి ప్రత్యేకంగా విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలిపారు. "నైతికత మానవీయ విలువలు" పరీక్ష జనవరి 21, బుధవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరగనుంది. "పర్యావరణ విద్య" పరీక్ష జనవరి 23, శుక్రవారం అదే సమయంలో నిర్వహణకు ఏర్పాటు చేశారు. రెండు పరీక్షలూ కళాశాల వేదికగా జరుగుతాయి. ఈ పరీక్షలు క్వాలిఫైయింగ్ పరీక్షలుగా ఉన్నందున విద్యార్థులు తప్పనిసరిగా హాజరు కావాలి. ఏ పరీక్షకైనా హాజరు చేయకపోతే ఇంటర్ పాస్ సర్టిఫికేట్ మంజూరు చేయబడదని ప్రిన్సిపాల్ స్పష్టం చేశారు. బోర్డు నిబంధనల ప్రకారం ఈ పరీక్షలు పాస్ అవ్వకపోతే మెయిన్ పరీక్షలకు కూడా అర్హత లభించదని తెలిపారు. ప్రిన్సిపాల్ ఎం. అప్పలరాజు మాట్లాడుతూ, "విద్యార్థులు ఈ అవకాశాన్ని వదులుకోకూడదు. నైతికత, పర్యావరణ విద్య వంటి ముఖ్యమైన అంశాలపై అవగాహన పెంచుకోవడమే ఈ పరీక్షల ఉద్దేశ్యం. అందరూ సమయానికి హాజరై, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## పి బోనంగి సర్పంచ్ ఆధ్వర్యంలో రాములవారి తీర్థ మహోత్సవం

**పరవాడ, పతాకం న్యూస్:** పరవాడ మండలం, పి బోనంగి గ్రామంలో సోమవారం రాత్రి శ్రీ రాముల వారి తీర్థ మహోత్సవం సర్పంచ్ బండారు కల్పన రాజశేఖర్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుక సందర్భంగా రాముల వారి ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సకుటుంబ సమేతంగా రాములవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తాడిపెద్ద గరిడీలతో, చిటికెల భజనలతో తీర్థ మహోత్సవం ఘనంగా జరిపించారు. రాములవారిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని, తీర్థ మహోత్సవాన్ని కనులారా వీక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

# రోలుగుంటలో మండలస్థాయి స్పెల్‌బీ పోటీలు



**రోలుగుంట, పతాకం న్యూస్:** అనకాపల్లి జిల్లా రోలుగుంట జిల్లా పరిషత్ హైస్కూల్లో మండల స్థాయి స్పెల్ బీ పోటీలు నిర్వహించారు. మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. పోటీలు మూడు రౌండ్లుగా జరిగాయి. మొదటి రౌండ్ స్పెల్లింగ్, రెండో రౌండ్ మీనింగ్ అండ్ యూసేజ్, మూడో రౌండ్ రీడింగ్తో నిర్వహించారు. 2వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రతి తరగతికి ఒక్కొక్క పాఠశాల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. ఎంపికైన విద్యార్థులనుజిల్లా స్థాయి పోటీలకు పంపుతున్నారు. 6వ తరగతి: పి. యామిని ( జెడ్ పి హెచ్ హై స్కూల్ బుచ్చంపేట)7వ తరగతి: వి. హారిక (జడ్.పి.హెచ్ హై స్కూల్ జె. నాయుడుపాలెం) 8వ తరగతి: ఎన్. పావని (జెడ్ పి హెచ్ హై స్కూల్ జె. నాయుడుపాలెం)9వ తరగతి: ఎం. సుస్మిత ( కేజీబీవీ రోలుగుంట) 10వ తరగతి: బి. శిరీష (జెడ్ పి హెచ్ హై స్కూల్ రోలుగుంట) విజేతలుగా ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయుడు శ్రీరామ్ మూర్తి మాట్లాడుతూ, ఈ పోటీలు విద్యార్థుల్లో ఆంగ్ల భాషా నైపుణ్యాలను పెంచుతాయి.

జిల్లా స్థాయిలో మండలం పేరు నిలబెట్టడానికి అందరూ కృషి చేయాలి అన్నారు. సీనియర్ ఆంగ్ల ఉపాధ్యాయుడు కనకరాజు, సీఆర్పి సతీష్, మండల ఆంగ్ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఆధ్వర్యం వహించిన ఆంగ్ల ఉపాధ్యాయురాలు పి.వి.ఎం. నాగజ్యోతి మాట్లాడుతూ, "విద్యార్థుల ప్రతిభ అద్భుతం. ఇలాంటి కార్యక్రమాలు కొనసాగాలి. విజేతలు జిల్లా స్థాయిలో కూడా గెలుపొందాలని ఆశిస్తున్నాను" అని అన్నారు. అలాగే మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన ఆంగ్ల ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. ఇటువంటి పోటీలు ఆంగ్ల భాషా నైపుణ్యాలను పెంచుతాయని తెలిపారు.

## 'జైపూర్ జంక్షన్' కూడలి వద్ద వాహనాలను తనిఖీ చేపట్టిన ఎస్సై సురేష్



**డుంబ్రిగూడ, పతాకం న్యూస్:** మండల కేంద్రంలోని జైపూర్ జంక్షన్ కూడలి వద్ద మండల సబ్ ఇన్స్పెక్టర్ ఎల్. సురేష్ నేతృత్వంలో వాహనాలపై ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై ఎల్. సురేష్ మాట్లాడుతూ, వాహనదారులు తప్పనిసరిగా సరైన ధ్రువీకరణ పత్రాలు ఉండాలన్నారు. సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపినా, నంబర్ ప్లేట్లు లేకుండా రోడ్డుపై ప్రయాణించినా వాహనాలను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. అలాగే, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని గట్టిగా హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్షతో పాటు భారీ జరిమానాలు విధిస్తామని, ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతా నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని సిపిఎం డిమాండ్



**డుంబ్రిగూడ, పతాకం న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (MGNREGA)ను కొనసాగించా లని, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎస్. పోతురాజు మండల కేంద్రంలోని కితలంగి పంచాయితీ, బిల్లాపుటు గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పోతురాజు మాట్లాడుతూ, 2005 సంవత్సరంలో వామపక్ష పార్టీల ఉద్యమం వల్ల ఈ చట్టం అమలులోకి వచ్చిందని, దీని వల్ల పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం భూస్వాములు, పెత్తందారుల ఒత్తిళ్లకు తలొగ్గి చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్ర చేస్తోందని ఆరోపించారు. పథకం కింద కేంద్రం ఇస్తున్న నిధులు దశలవారీగా తగ్గుతున్నాయని, ఇటీవలి నిర్ణయాల వల్ల అనేక మంది పేదలు ఉపాధి నుండి దూరమవుతున్నారని విమర్శించారు. సీపీఎం నాయకులు ప్రధాన డిమాండ్ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి. ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా కొనసాగించాలి. అర్హులైన ప్రతి ఒక్కరికి పని హక్కు కల్పించాలి. కనీస రోజు కూలీని రూ. 600 వరకు పెంచాలి. పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలి. ఇటీవల కేంద్ర ప్రభుత్వం MGNREGAను రద్దు చేసి, దాని స్థానంలో రోజ్?గర్ మరియు అజీవిక మిషన్ (గ్రామిన్) కోసం విక్షిత్ భారత్-గ్యారంటీ చట్టాన్ని తీసుకొచ్చిన నేపథ్యంలో దేశవ్యాప్తంగా విపక్షాలు, వామపక్షాలు ఈ చట్టాన్ని పేదల హక్కులను దెబ్బతీస్తుందని, హామీని బడ్జెట్ ఆధారితంగా మార్చడం వల్ల ఉపాధి హక్కు బలహీనపడుతుందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారస్తులకు ఉద్యమం పోర్టల్ నందు రిజిస్ట్రేషన్


**అడ్డతీగల, పతాకం న్యూస్:** అడ్డతీగల మండలం అన్ని గ్రామాలలో వ్యాపారస్తులను మరియు చిరు వ్యాపారస్తులకు బుధవారం ఉదయం 11 గంటలకు అడ్డతీగల వెలుగు కార్యాలయం నందు ఎంపీడీవో ఎవివి కుమార్ ఆధ్వర్యంలో వర్క్ షాప్ నిర్వహించి ఉద్యమం పోర్టల్ నందు రిజిస్ట్రేషన్ చేయబడును. అర్హులు అయిన వ్యాపారస్తులు సంబంధిత సర్టిఫికెట్లు ముఖ్యంగా ఆధార్,ఆధార్ లింక్ అయిన ఫోన్ నెంబర్, పాన్ కార్డ్ ,బ్యాంకు పాస్ బుక్,షాప్ పేరు మరియు అడ్రెస్స్ తప్పనిసరిగా తీసుకుని వచ్చి ఉద్యమం పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేయించుకొనవలెను. ఈ ఉద్యమం రిజిస్ట్రేషన్ వలన ఉపయోగాలు బ్యాంకు నుండి త్వరితగతిన తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చేయబడును , మరియు సబ్సిడీ పొందగలరు. కావున వ్యాపారస్తులు అందరూ ఈ ఉద్యమం రిజిస్ట్రేషన్ చేయించుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా కోరడమైనది.

## మేలో రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి ప్రారంభం



**కాశీబుగ్గ, పతాకం న్యూస్:** రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు పూర్తి చేసి మే నెలలో ప్రారంభానికి సిద్ధం చేస్తున్నామని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష తెలిపారు. కాశీబుగ్గ రైల్వే బ్రిడ్జి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా చినబడాం, మూడురోడ్ల జంక్షన్ వైపు ఒకే సమయంలో పనులు జరిగేలా చర్యలుతీసుకోవాలని స్థానిక ఏజెన్సీలకు సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కేంద్ర, రాష్ట్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, అచ్చెన్నాయుడు చొరవతో రైల్వే మంత్రి, అధికారులతో మాట్లాడి నిధులు విడుదల చేయడమే కాకుండా నిర్వాసితులకు పూర్తిస్థాయిలో డబ్బులు,స్థలాలు కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఆమె వెంట ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబు రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పీరుకట్ల విఠల్, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి లొడగల కామేశ్వరరావు, గాలి కృష్ణ, మల్లా శ్రీనివాస్‌రావు, నరేంద్ర (చిన్ని), రవిశంకర్ గుప్తా, గోవింద పాల్గొన్నారు.

## దారమఠం ఆలయంలో 30న టెండర్ కమ్-బహిరంగ వేలం



**గొలుగొండ, పతాకం న్యూస్:** అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం పాత మల్లంపేట శివారు దారపాలెం గ్రామంలో వెలసియున్న శ్రీ దారమల్లేశ్వర స్వామి వారి దేవస్థానం (దారమఠం)లో మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని వివిధ సేవలపై బహిరంగ వేలం నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 15 నుండి 17వ తేదీ వరకు జరిగే ఈ ఉత్సవాల సందర్భంగా భక్తులు సమర్పించే తలనీలాలు, సైకిల్ స్టాండ్ రుసుము వసూలు మరియు కొబ్బరి ముక్కల సేకరణ హక్కుల కోసం ఈ నెల 30వ తేదీన ఉదయం 11 గంటలకు ఆలయ ప్రాంగణంలో వేలం పాట జరుగుతుంది. పాల్గొనదలచిన వారు ముందుగా రూ. 10,000 ధరావత్తు సొమ్ము చెల్లించాల్సి ఉంటుందని, వేలం ఖరారు అయిన వెంటనే పూర్తి మొత్తాన్ని చెల్లించాలని ఆలయ అధికారులు స్పష్టం చేశారు. ఆసక్తి గల వారు తమ సాల్వెన్సీ సర్టిఫికేట్ మరియు ఆధార్ కార్డుతో హాజరుకావాలని ఆలయ కార్యనిర్వహణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

## జనసేన ఆధ్వర్యంలో నర్సీపట్నంలో జనవాణి కార్యక్రమం



**నర్సీపట్నం, పతాకం న్యూస్:** ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడమే లక్ష్యంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనవాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర తెలిపారు. మంగళవారం నర్సీపట్నం రామారావుపేటలోని జనసేన నియోజకవర్గ కార్యాలయంలో నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో నర్సీపట్నం మున్సిపాలిటీతో పాటు వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను వినతుల రూపంలో అందజేశారు. ముఖ్యంగా విద్యుత్ సరఫరా, పింఛన్లు, గృహ సమస్యలు, మౌలిక వసతులపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందినట్లు ఆయన చెప్పారు. అందిన ప్రతి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, సాధ్యమైనంత త్వరగా పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని ప్రజలకు భరోసా ఇచ్చారు. జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ప్రజల పక్షాన నిలబడి ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడమే జనసేన పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శులు అల్లాడ సురేష్, పంచాడ హరినాథ్, గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, చోద్యం పీఏసీఎస్ డైరెక్టర్ రేగుబల్ల సాంబమూర్తి తదితర జనసేన నాయకులు పాల్గొన్నారు.

## రెండేళ్లలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్!



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా దూసుకెళ్తోంది. రాబోయే రెండేళ్లలో, అంటే 2028 నాటికి ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) రీసెర్చ్ తన తాజా నివేదికలో స్పష్టం చేసింది. అంతేకాకుండా, 2030 నాటికి భారత్ 'ఎగువ మధ్య ఆదాయ' దేశంగా మారుతుందని అంచనా వేసింది. ప్రస్తుతం 'దిగువ మధ్య ఆదాయ' దేశాల జాబితాలో ఉన్న భారత్, 2030 నాటికి ఎగువ మధ్య ఆదాయ దేశాల కేటగిరీలోకి చేరుతుందని నివేదిక పేర్కొంది. ఆ సమయానికి తలసరి ఆదాయం 4000 డాలర్ల (సుమారు రూ.3.30 లక్షలు) మార్కును అందుకోవచ్చని తెలిపింది. ఈ మార్పుతో చైనా, ఇండోనేషియా వంటి దేశాల సరసన భారత్ నిలుస్తుందని ఎస్‌బీఐ విశ్లేషించింది. "భారత్ మరో నాలుగేళ్లలో, అంటే 2030 నాటికి తలసరి ఆదాయంలో 4000 డాలర్లకు చేరి ఎగువ మధ్య ఆదాయ దేశంగా మారనుంది" అని నివేదికలో పేర్కొంది. ఆర్థిక వృద్ధిలో కీలక మైలురాళ్లను కూడా ఈ నివేదిక ప్రస్తావించింది. సుమారు రెండేళ్లలో, అంటే 2027-28 ఆర్థిక సంవత్సరం నాటికి భారత జీడీపీ 5 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేసింది. అలాగే, 2035-36 నాటికి 10 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారుతుందని పేర్కొంది. ప్రపంచ బ్యాంకు వర్గీకరణ ప్రకారం, ఎగువ మధ్య ఆదాయ దేశంగా మారాలంటే తలసరి స్థూల జాతీయ ఆదాయం సుమారు 4,500 డాలర్లు ఉండాలి. భారత్ ఈ లక్ష్యాన్ని చేరుకోగలదని నివేదిక ధీమా వ్యక్తం చేసింది.

## ధాన్యాన్ని అమ్ముకోలేక అన్నదాతల అవస్థలు



**ఏలూరు, పతాకం న్యూస్:** ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొని పండించిన ధాన్యాన్ని అమ్ముకోలేక అన్నదాతలు అవస్థలు పడు తున్నారు. వివిధ శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతో అవస్థలు పడుతున్నారు. ఖరీఫ్‌లో పూర్తిగా ధాన్యం కొనుగోలు చేయకముందే ఏలూరు రూరల్ మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూసి వేశారు. టార్గెట్ పూర్తయిందని ధాన్యం కొనుగోలు చేయలే మంటూ మిల్లర్లు చేతులు ఎత్తేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నూర్పిడి చేసిన ధాన్యం నిల్వ ఉండిపోతోంది. ప్రస్తుతం మిల్లింగ్ చేయకపోవడంతో మిల్లుల ప్రాంగణాలలో ధాన్యం నిల్వలు పేరుకుపోతున్నాయి. రైస్ మిల్లులకు బ్యాంక్ గ్యారెంటీలకు అనుగుణంగా లేకపోవడంతో ఇబ్బం దులు ఎదురవుతున్నాయి. జిల్లాలో 110 రైస్ మిల్లులకు బ్యాంక్ గ్యారెంటీలు ఇచ్చారు. కేవలం ఏలూరు రూరల్ మండలం, దెందులూరు నియోజకవర్గంలోని పెదపాడు, తదితర మండలాల్లోని మిల్లులు గ్యారెంటీ పూర్తయ్యా యని చెబుతున్నారు. బ్యాంక్ గ్యారెంటీలు అయిపోవడంతో రైతు భరోసా కేంద్రం సిబ్బంది ఏమి చేయలేని పరిస్థితి. ధాన్యం సేకరణ లక్ష్యం పూర్తయిందని తెలపడంతో రైతులు ధాన్యం కల్లాల్లోనే ఉంచేశారు. జిల్లాలో 111 రైస్ మిల్లులు ఉండగా 103 మిల్లులకు బ్యాంక్ గ్యారెంటీలు ఉన్నాయి. 5.08 లక్షల టన్నులు ధాన్యం దిగుబడి అంచనా కాగా 4.09 లక్షల టన్నుల సేకరణ లక్ష్యానికి ఇప్పటి వరకు 3.94 లక్షల టన్నుల ధాన్యం సేకరించారు. చాలా మిల్లుల్లో బియ్యం నిల్వలు ఉండడంతో పాటు ఎఫ్?సీఐ గొడౌన్స్ ఖాళీగా లేవని తెలుస్తోంది. క్యూఆర్ కోడ్ విధానంలోను ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఏలూరు రూరల్ మండలంలో సుమారు 11 వేల ఎకరాల్లో వరి సాగు అవుతోంది. మల్కాపురం, జాలిపూడి, చాటపర్రు, కాట్లంపూడి, మాదేపల్లి, పోణంగి, సుంకరవారి తోట ప్రాంతా ల్లో ఇంకా 35శాతం ధాన్యం కల్లాల్లోనే ఉంది. మండలంలో నాలుగు మిల్లులకు ధాన్యం అమ్మకాలకు అవకాశం కల్పించారు. పండించిన ధాన్యాన్ని ఏ మిల్లులోనైనా అమ్ముకునే అవకాశం ప్రభుత్వం కల్పించింది. అయినా వరి పండించిన రైతులకు తిప్పలు తప్పడం లేదు. ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్ పూర్తి చేశాం.. ఇక తీసుకోబోమని మిల్లర్లు తెగేసి చెప్పడంతో ధాన్యం లోడుతో ట్రాక్టర్లు, ధాన్యం బస్తాలు కల్లాలోనే ఉన్నాయి. రైతులు తమకు నచ్చిన మిల్లుకే ధాన్యం తోలుకోవచ్చని చెబుతున్నా క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి లేదు. చేసేదిలేక రైతులు ధాన్యం బస్తాలను పొలంలోనే ఉంచి చలిలో కాపలా కాస్తున్నారు. 'ఏలూరు రూరల్ మండలంలో కొంత మంది మిల్లర్లకు టార్గెట్ పూర్తయిందనే పేరుతో రైతుల నుంచి ధాన్యం సేకరించడం లేదు. రైతు తనకు నచ్చిన మిల్లుకు ధాన్యం తోలుకోవచ్చని ప్రభుత్వం చెబుతున్నా ఆచరణలో ఆ పరిస్థితి లేదు. రైతు సేవా కేంద్రాల్లో మేము చెప్పిన మిల్లుకే ధాన్యం తోలుకోవాలని చెబుతూ అన్నదాతలను ఇబ్బందులు పెడుతున్నారు

## పాడి పరిశ్రమతోనే ఆర్థిక పుష్టి



**పార్వతీపురం, పతాకం న్యూస్:** గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలో పేతం కావాలంటే ప్రతి ఇంటిలో పాడి పశువు ఉండాలని, పాలను కేవలం విక్రయానికే కాకుండా పౌష్టికాహారంగా ఉపయోగించు కోవాలని కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. హెచ్.కారాడవలసలో నిర్వహిం చిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పశువుల సంఖ్యను పెంచుకోడం ద్వారా కుటుంబ ఆదాయాన్ని మెరుగుపరచు కోవచ్చునన్నారు. ఒక ఆవును మోపినా, నాలుగు ఆవులను మోపినా సమయం ఒక్కటే నన్నారు. పాలను అమ్మడం ద్వారా వచ్చే ఆదాయం మన ఇంటి ఖర్చులకు సరి పోవాలన్నారు. జిల్లాలో త్వరలోనే మహిళా సంఘాల ద్వారా ప్రత్యేక డెయిరీలను ఏర్పాటు చేస్తామన్నారు. ఉత్తర భారత్‌లోని రాష్ట్రాల తరహాలో మన దగ్గర పన్నీరు వాడకం పెరగాల్సి ఉందన్నారు. అనంతరం స్థానికులు కలెక్టర్‌ను సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా పశువైద్య అధికారి డాక్టర్‌శివ్వాల మన్మథ రావు, డీఆర్‌డీఏ పీడీ సుధారాణి, పశు వైద్యాధికారి ఎం.జయకిరణ్ పాల్గొన్నారు.

# జాతీయ రహదారుల యోగం ఎప్పుడు?



**అమరావతి, పతాకం న్యూస్:** ఏవైనా రెండు జాతీయ రహదారుల మధ్య కనెక్టివిటీ కల్పించే ఆర్‌అండ్‌బీ రోడ్లను జాతీయ రహదారులుగా కేంద్రం గుర్తిస్తుంది. వాటిలో వాహన రద్దీ ఆధారంగా 10 మీటర్ల వెడల్పుతో రెండు వరుసలుగాను, అత్యధిక ట్రాఫిక్ ఉంటే నాలుగు వరుసలుగా విస్తరిస్తుంది. ఇలాంటి 31 రోడ్లను ఎంపికచేసి రాష్ట్రం నుంచి కేంద్రం ఆమోదం కొరకు పంపారు. ఈ ప్రతిపాదనలను కేంద్రం ఆమోదించాలి. నాలుగున్నరేళ్లుగా కేంద్రం పట్టించుకోవట్లేదు. 2021 సెప్టెంబరు తర్వాత ఒక్క ఆర్‌అండ్‌బీ రహదారికీ ఎన్‌హెచ్(నేషనల్ హైవే) భాగ్యం కల్పించలేదు. ఆయా రాష్ట్ర రహదారుల్లో మరింత వాహన రద్దీ పెరిగి, ప్రమాదాలు చోటుచేసుకుంటున్నా కేంద్రం తనకు సంబంధం లేదన్నట్లుగా వ్యవహరిస్తోంది. ఓ రోడ్డులో రాకపోకలు సాగించే వాహనాలను పాసింజర్ కార్ యూనిట్లతో లెక్కిస్తారు. ఒక కారును ఒక పీసీయూగా, బస్సు లేదా లారీలైతే మూడు సీసీయూలుగా లెక్కిస్తారు. రెండు బైక్స్‌ను ఒక పీసీయూగా పరిగణిస్తారు.

గుంటూరు నుంచి నారాకోడూరు, చేబ్రోలు, పొన్నూరు మీదుగా బాపట్ల వరకు ఉన్న రాష్ట్ర రహదారిలో రోజుకు సగటున 33,879 పాసింజర్ కార్ యూనిట్లు (పీసీయూలు) రాకపోకలు సాగిస్తున్నాయి. ఇది గుంటూరు వద్ద కోల్‌కతా-చెన్నై హైవేని, బాపట్ల వద్ద కత్తిపూడి-ఒంగోలు హైవేని అనుసంధానం చేస్తుంది. దీనిని జాతీయ రహదారిగా గుర్తించి, నాలుగు వరుసలుగా విస్తరించాలి. కానీ కేంద్రం నుంచి స్పందన రావడం లేదు. బేస్తవారపేట నుంచి పొదిలి, ఉప్పలపాడు, చీమకుర్తి మీదుగా ఒంగోలు వరకు ఉన్న రాష్ట్ర రహదారి పైనా రోజుకు సగటున 20,611 పీసీయూల వాహనాలు పరుగులు పెడుతున్నాయి. దీన్నీ నాలుగు వరుసలుగా విస్తరించాలి. కానీ కేంద్రం కనీసం జాతీయ రహదారిగా గుర్తించటం లేదు. జాతీయ రహదారుల నిబంధనల ప్రకారం రోజుకు 10వేల పీసీయూలకు పైగా ట్రాఫిక్ ఉంటే ఆ రోడ్డును నాలుగు వరుసలుగా విస్తరించాలి. ఏపీ నుంచి ప్రతిపాదనలు పంపిన రాష్ట్ర రహదారుల్లోని 14 రోడ్లలో వాహనరద్దీ 10 వేల పీసీయూలకుపైనే ఉంది. చిలకపాలెం-రామభద్రపురం-రాయగడ రోడ్డులో 15,997 పీసీయూలు, కళింగపట్నం-పాలకొండ-రాయగడ రోడ్డులో 16,538 పీసీయూలు, విజయనగరం-పాలకొండ రోడ్డులో 15,908 పీసీయూలు ఉన్నాయి.

ఏ రహదారి అయినా ఎన్‌హెచ్‌గా మారితే దానిని కేంద్ర రోడ్డు రవాణా, హైవేల శాఖ (మోర్త్) ప్రమాణాలతో కనీసం 10 మీటర్ల వెడల్పుతో విస్తరిస్తారు. 10వేల పీసీయూలు దాటిన రోడ్లను నాలుగు వరుసలుగా విస్తరిస్తారు. పట్టణాలు, ఎక్కువ జనాభా ఉండే గ్రామాల మధ్య నుంచి రోడ్డు వెళ్తున్న చోట్ల బైపాస్‌లు నిర్మిస్తారు. దీనివల్ల ఆయా ప్రాంతాల్లో ప్రమాదాలు తగ్గుతాయి. వంపులు లేకుండా చాలావరకు తిన్నగా ఉండేలా మారుస్తారు. దీనివల్ల ప్రమాదాలు నియంత్రించవచ్చు. శిథిల వంతెనలు ఉంటే, వాటిస్థానంలో కొత్తవి నిర్మిస్తారు. ప్రతి ఐదేళ్లకు ఆ రోడ్లలో తప్పనిసరిగా రెన్యువల్స్ (పునరుద్ధరణ) పనులు చేస్తారు. ఎన్‌హెచ్‌లో పనులు చేసేందుకు నిధుల కొరత ఉండదు. 10 వేలకుపైగా పీసీయూలు ఉన్న రోడ్లలో రాజమహేంద్రవరం-సామర్లకోట రోడ్డులో 13,257 పీసీయూలు, ఎమ్మిగనూరు-పత్తికొండ-కళ్యాణదుర్గం-మడకశిర రోడ్డులో 12,548, గుత్తి-ఆదోని-కౌతాళం రోడ్డులో 12,548, జమ్మలమడుగు-కొలిమిగుంట్ల రోడ్డులో 11,011, సబ్బవరం-నర్సీపట్నం-తుని రోడ్డులో 10,445, తాళ్లపాలెం-చింతపల్లి-సీలేరు-భద్రాచలం రోడ్డులో 10,274, రాజమహేంద్రవరం-నిడదవోలు-భీమవరం రోడ్డులో 10,355, నాగసముద్రం క్రాస్-నాయనపల్లి క్రాస్‌రోడ్డులో 10,209, గుంటూరు-ప్రత్తిపాడు-ఒంగోలు రోడ్డులో 10వేల పీసీయూలు ఉన్నాయి. ఇవన్నీ జాతీయ రహదారులైతే వీటిని నాలుగు వరుసలుగా విస్తరించేందుకు వీలుంటుంది.

రాష్ట్ర రోడ్లను ఎన్‌హెచ్‌లుగా ఉన్నతీకరించే అధికారం మోర్త్‌కు ఉంటుంది. తాము చెప్పేవరకు ఏ రాష్ట్ర రహదారినీ ఎన్‌హెచ్‌గా ఉన్నతీకరించొద్దంటూ 2021 సెప్టెంబరులో పీఎంఓ నుంచి మోర్త్‌కు ఆదేశాలొచ్చాయి. ఎవరైనా కేంద్రమంత్రి గడ్కరీని కలిసి అడిగినా, పీఎంఓలో సంప్రదించాలని ఆయన చెబుతున్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వానికి గత ఏడాదిన్నరగా కేంద్రం అనేక ప్రాజెక్టులు ఇస్తోంది. ఇలాంటి తరుణంలో రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ముగ్గురు కేంద్రమంత్రులు ఎన్‌హెచ్‌ల కోసం ప్రత్యేక చొరవ చూపాలి. రాష్ట్ర ఎంపీలు కూడా ఈ రోడ్లను ఎన్‌హెచ్‌లుగా మార్చాల్సిన ఆవశ్యకతను కేంద్రం దృష్టికి తీసుకెళ్లి వాటిని సాధించాలి. 31 రోడ్లూ ఒకేసారి కాకపోయినా దశలవారీగా ఐదేసి రోడ్ల చొప్పున ఉన్నతీకరించేలా కోరితే కేంద్రం సానుకూలంగా నిర్ణయం తీసుకునేందుకు వీలుంటుంది.

# అమరావతిలో 'గ్లోబల్ క్వాంటం బయో ఫౌండ్రీ' ఏర్పాటు

**అమరావతి, పతాకం న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి సరికొత్త సాంకేతిక విప్లవానికి కేంద్రంగా మారనుంది. క్వాంటం టెక్నాలజీ, జీవశాస్త్రాలను అనుసంధానిస్తూ వైద్య రంగంలో అద్భుతాలు సృష్టించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనల నుంచి పుట్టిన 'అమరావతి క్వాంటం వ్యాలీ' పరిధిలో 'గ్లోబల్ క్వాంటం బయో ఫౌండ్రీ'ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. భవిష్యత్తులో జీవ విజ్ఞాన శాస్త్రంలో ఎదురయ్యే క్లిష్టమైన సవాళ్లకు పరిష్కారాలు కనుగొనడమే ఈ ఫౌండ్రీ ప్రధాన లక్ష్యం. సాధారణ కంప్యూటర్ల ద్వారా పరిశోధనలకు ఏళ్ల సమయం పట్టే అంశాలను, అసాధ్యమైన ఆవిష్కరణలను క్వాంటం కంప్యూటింగ్ శక్తితో సులభతరం చేయడమే ఈ బయో ఫౌండ్రీ ప్రత్యేకత. దీని ద్వారా మొండి వ్యాధులను నయం చేసే సరికొత్త ఔషధాల రూపకల్పన, ఎంజైమ్ ఇంజినీరింగ్, అత్యాధునిక చికిత్సా విధానాలు, ఆధునిక వైద్య పరికరాల తయారీ వంటి రంగాల్లో పరిశోధనలు జరగనున్నాయి. అమరావతిలో ఏర్పాటు కానున్న ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులో టీసీఎస్, ఐబీఎం, సీఎసచవతీతీచఆర్, ఐఐటీ ఢిల్లీ, సీవీజే సెంటర్, సెంటెల్లా ఏఐ వంటి ప్రపంచ స్థాయి టెక్నాలజీ, పరిశోధనా సంస్థలు భాగస్వాములుగా ఉన్నాయి. ఈ గ్లోబల్ క్వాంటం బయో ఫౌండ్రీ ఏర్పాటుతో రాష్ట్రానికి భారీగా విదేశీ పెట్టుబడులు రావడంతో పాటు, వేలాదిగా హై-వాల్యూ ఉద్యోగాలు, పరిశోధన ఆధారిత స్టార్టప్?లు వస్తాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. 2025 మేలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించిన 'అమరావతి క్వాంటం వ్యాలీ' ఆలోచన కేవలం తొమ్మిది నెలల వ్యవధిలోనే శరవేగంగా కార్యరూపం దాల్చడం విశేషం. ఇప్పటికే దేశంలోనే తొలిసారిగా క్వాంటం పాలసీని అమలు చేసిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది. ఇందులో భాగంగా 60కి పైగా జాతీయ, అంతర్జాతీయ కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో భారత్‌లోనే అత్యంత శక్తిమంతమైన ఐబీఎం 133 క్యూబిట్ క్వాంటం సిస్టమ్ టూ అమరావతిలో ఏర్పాటు కానుంది. అంతేకాకుండా, దేశంలోనే మొదటి క్వాంటం



రిఫరెన్స్ ఫెసిలిటీ కార్యకలాపాలు ఏప్రిల్ 26న ప్రారంభం కానున్నాయి. ఈ సాంకేతికతకు అవసరమైన మానవ వనరులను సిద్ధం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇప్పటికే లక్ష మందికి పైగా యువతకు క్వాంటం టెక్నాలజీలో శిక్షణ అందిస్తున్నారు. ఇటీవల నిర్వహించిన క్వాంటం హ్యాకథాన్లలో 137 కాలేజీల నుంచి 20 వేల మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేక శిక్షణ పొందిన 1,056 మంది ఫ్యాకల్టీ కూడా సిద్ధంగా ఉన్నారు. ఈ మౌలిక సదుపాయాలు, మానవ వనరులతో భవిష్యత్తులో హెల్త్?కేర్, బయోటెక్, డీప్?టెక్ స్టార్టప్?లకు అమరావతి ప్రధాన కేంద్రంగా మారనుంది.

## గణతంత్ర వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

**అనకాపల్లి, పతాకం న్యూస్:** ఎన్టీఆర్ స్టేడియంలో ఈ నెల 26న గణతంత్ర దిన వేడుకల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ విజయకృష్ణన్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో జిల్లాస్థాయి అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ప్రొటోకాల్ ప్రకారం ఆయా రంగాలకు చెందిన వారిని ఆహ్వానించా లన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతిబింబిస్తూ శకటాలను రూపొందించాలని చెప్పారు. సాధారణ పౌరులు వేడుకలను వీక్షించేందుకు అనువుగా గ్యాలరీలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గీతాలపన, ప్రగతి నివేదిక, సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన, తదితర కార్యక్రమాల ఏర్పాట్లలో సమన్వయంతో పనిచేయాలని అన్నారు. జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ విజయకృష్ణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, అధికారులు సమన్వయంతో పనిచేసి పరీక్షల నిర్వహణలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి పరీక్ష కేంద్రాన్ని ముందుగానే సందర్శించి అన్ని రకాల



వసతులు ఉండేలా చూడాలన్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకొనేలా అదనపు బస్సు సర్వీసులు నడపాలని ఆర్టీసీ, రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా ఇంటర్మీడియట్? అధికారి ఎం.వినోద్?బాబు మాట్లాడుతూ, ఫిబ్రవరి 23వ తేదీ నుంచి మార్చి 14వ తేదీ వరకు ఇంటర్? ప్రథమ సంవత్సరం, ఫిబ్రవరి 24వ తేదీ నుంచి మార్చి 23వ తేదీ వరకు ద్వితీయ సంవత్సరం పరీక్షలు ఆయా రోజుల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని చెప్పారు.

# రోజుకు ఎన్ని గంటలు నిద్రపోవాలి?




రోజుకు 9 గంటలకుపైగా నిద్రపోవడం ఆరోగ్యానికి ప్రమాద సంకేతంగా మారొచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పలు అధ్యయనాల ప్రకారం, అతిగా నిద్రపోయేవారిలో గుండె జబ్బులు, స్ట్రోక్, డయాబెటిస్ వంటి సమస్యలతో పాటు అకాల మరణ ప్రమాదం ఎక్కువగా కనిపిస్తోంది. అయితే, ఎక్కువ నిద్రే నేరుగా వ్యాధులకు కారణం కాదని, డిప్రెషన్, దీర్ఘకాలిక వ్యాధులు, శారీరక శ్రమ లోపం వంటి అంతర్లీన సమస్యలే ఇందుకు కారణమని పరిశోధకులు స్పష్టం చేస్తున్నారు. ఆరోగ్యవంతులకు రోజుకు 7--8 గంటల నిద్ర సరిపోతుందని, అతిగా నిద్ర వస్తే వైద్యుల సలహా తీసుకోవాలని సూచిస్తున్నారు. ఈ క్రమంలో తొమ్మిది గంటల కంటే ఎక్కువ సమయం నిద్రపోయే వ్యక్తులకు అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని, వారు అకాల మరణం పొందే అవకాశం కూడా ఉందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. అయితే, ఎక్కువ సమయం నిద్రపోవడమే ఆరోగ్య సమస్యలకు ప్రత్యక్ష కారణమా లేక శరీరంలో ఉన్న ఇతర శారీరక, మానసిక సమస్యల వల్ల ఇలా జరుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం!

కుంగుబాటు, దీర్ఘకాలిక వ్యాధులు, మందుల వాడకం, శారీరక శ్రమ లేకపోవడం వంటి కారణాల వల్ల నిద్ర సమయం పెరుగుతుంది. ఈ క్రమంలో అతిగా నిద్రపోవడం లేదా రాత్రికి 9 గంటల కంటే ఎక్కువ నిద్రపోవడం కూడా కార్డియోమెటబాలిక్ సిండ్రోమ్, గట్టిపడిన ధమనులు, స్ట్రోక్ లేదా గుండె జబ్బు లేదా స్ట్రోక్ వల్ల మరణించే ప్రమాదం పెరగడంతో ముడిపడి ఉంటుందని సర్వేలో తేలింది.

క్రమం తప్పకుండా తగినంత నాణ్యమైన నిద్ర లేకపోవడం వల్ల అనేక వ్యాధులు, రుగ్మతలు వచ్చే ప్రమాదం పెరుగుతుందని, ఇవి గుండె జబ్బులు, స్ట్రోక్ నుంచి ఊబకాయం, చిత్తవైకల్యం వరకు ఉంటాయి. అయితే, ఎనిమిది నుంచి తొమ్మిది గంటల కంటే ఎక్కువ నిద్రపోవడం వల్ల మరణాల రేటు పెరుగుతుం దని గణాంకాలు చెబుతున్నాయి. కొన్ని అధ్య యనాల ప్రకారం, ఎక్కువ సమయం నిద్రపోయే వారు, 7-8 గంటలు నిద్రపోయే వారి కంటే 30-50% ఎక్కువగా మరణించే అవ కాశం ఉంది. అయితే, ఎక్కువ నిద్రపోవడమే నేరుగా వ్యాధులకు కారణమని చెప్పడానికి తగిన ఆధారాలు లేవు. ఇతర ఆరోగ్య సమస్యలే నిద్ర అలవాట్లపై ప్రభావం చూపుతున్నాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఆరోగ్యవంతుల్లో రాత్రిపూట కనీసం 7 గంటల నిద్ర అవసరం. డిప్రెషన్ ఉన్న 15% మందిలో అతిగా నిద్రపోవడం ఒక లక్షణం అని సర్వే పేర్కొంది. డిప్రెషన్‌తో బాధపడేవారు తరచుగా నిద్రపోవడానికి ఇబ్బంది పడతారు లేదా అతిగా నిద్రపోతారు. ఎందుకంటే, డిప్రెషన్ తరచుగా అలసటకు కారణమవుతుంది, ఇది వివిధ మార్గాల్లో నిద్రకు అంతరాయం కలిగిస్తుందని ఖఅఱజవతీంటఛ్ఎ శీట జశీశ్రీశీత్ఘుసశీ దీశీబశ్రీసవతీ అధ్యయనం పేర్కొంది. అనేక దీర్ఘకాలిక వ్యాధుల వల్ల శరీరం ఎక్కువ విశ్రాంతిని కోరుకుంటుంది. ఎక్కువ సమయం నిద్రపోయే వారిలో ఆరోగ్య సమస్యలు ఉండే అవకాశం ఉందని అధ్యయనం పేర్కొంది. శరీరం దీర్ఘకాలిక వ్యాధులతో పోరాడు తున్నప్పుడు, కోలుకోవడానికి ఎక్కువ నిద్ర అవసరమవుతుంది. కాబట్టి, ఎక్కువ నిద్ర అనేది అనారోగ్యానికి ఒక 'సంకేతం' మాత్రమే తప్ప, అది స్వయంగా అనారోగ్యాన్ని కలిగించకపోవచ్చని పరిశోధకులు చెబుతున్నారు. మితంగా కెఫీన్ తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల నిద్ర సమయం తగ్గే అవకాశం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. మరోవైపు, శారీరక శ్రమ తక్కువగా ఉండటం, క్రమశిక్షణ లేని దినచర్య వల్ల నిద్ర సమయం పెరుగుతుందట. ఆల్కహాల్ కూడా నిద్రపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది.

అతిగా నిద్రపోవడం అనేది నేరుగా ఒక వ్యాధి కాకపోవచ్చు, కానీ అది శరీరంలో దాగి ఉన్న ఇతర ఆరోగ్య సమస్యలకు ఒక హెచ్చరిక సంకేతం. కుంగుబాటు, దీర్ఘకాలిక వ్యాధులు, మందుల ప్రభావం లేదా సామాజిక ఒంటరితనం వంటివి నిద్ర సమయాన్ని పెంచుతాయి. కేవలం నిద్రపోయే గంటల మీద మాత్రమే దృష్టి పెట్టకుండా, మన శారీరక, మానసిక ఆరోగ్య పరిస్థితిని కూడా గమనించుకోవడం చాలా ముఖ్యం. దీనివల్ల సమస్యలను ముందుగానే గుర్తించి తగిన వైద్య చికిత్స పొందే అవకాశం ఉంటుందంటున్నారు నిపుణులు.

# ఎన్ని చేసినా మొటిమలు తగ్గట్లేదా?



ప్రస్తుతం యువతకు పెద్ద సమస్య ముఖంపై మొటిమలు రావడం. ఈ మొటిమల సమస్యకు అనేక మంది ఎన్నో రకాల సౌందర్య సాధనాలను వాడుతుంటారు. కానీ చాలా రకాల ఉత్పత్తులు యువత ఆశించిన విధంగా పని చేయక పోవడం వలన వారు దిగులు చెందుతూ ఉంటారు. అనేకసార్లు సౌందర్య ఉత్పత్తులను మారుస్తూ ఉంటారు. ఇలా అనేక రకాల సౌందర్య ఉత్పత్తులను వాడడం వలన కూడా చర్మ సౌందర్యం దెబ్బతినే ప్రమాదం ఉంది. ఇలా మొటిమలు రావడానికి అనేక రకాల కారణాలు ఉన్నాయని నిపుణులు తెలుపుతున్నారు. మొటిమలు రావడానికి ప్రస్తుత జీవనశైలి విధానం కూడా ఒక కారణమని అనేక మంది అభిప్రాయం. మన ముఖం మీద మొటిమల దాడిని ముందే గ్రహించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని పలువురు సూచిస్తున్నారు. మొటిమలు దాడి చేసే ముందే మన చర్మం లోపల ఉన్న ఆరోగ్యకర కణాలు నశిస్తాయి. కణాలు పాడవడం వలన చర్మం మీద మొటిమలు ఏర్పడే అవకాశం ఉంటుంది. కేవలం ఇది మాత్రమే కాకుండా మన చర్మం పొడి బారడం వలన కూడా మొటిమలు ఏర్పడే చాన్స్ ఉంది. మన చర్మం మీద ఉండే రంధ్రాలు బ్లాక్ అయినపుడు కూడా మొటిమలు వస్తాయి. మానవ శరీరంలో చర్మం అనేది చాలా సున్నితమైన అవయవం. కావున చర్మాన్ని ఆరోగ్యంగా చూసుకునేందుకు అనేక రకాలుగా జాగ్రత్తలు తీసుకోవాలి. సమయం ప్రకారం చర్మానికి కావాల్సిన అవసరాలు తీరుస్తూ ఉండాలి. చర్మ సౌందర్యం గురించి జాగ్రత్తలు తీసుకోవడంలో వివిధ రకాల వ్యక్తులు వివిధ రకాలుగా వ్యవహరిస్తూ ఉంటారు. కొంతమంది అధిక ధర ఉన్న సౌందర్య సాధనాలు వాడితే కొంత మంది మాత్రం ఎటువంటి సౌందర్య సాధనాలు వాడకుండా ఉంటారు. కానీ ఇలా అనేక రకాల సౌందర్య సాధనాలను చర్మంపై ప్రయోగించడం మంచిది కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఇలా అనేక రకాల సౌందర్య సాధనాలను వాడడం వలన కూడా మన చర్మంపై మొటిమలు వచ్చే ప్రమాదం ఉంది. ఈ సమస్య యువతను చాలా వేధిస్తుంది. ఈ సమస్య గురించి తప్పించుకునేందుకు అనేక మంది అనేక రకాలుగా ప్రయత్నిస్తూ ఉంటారు. మార్కెట్?లో దొరికే అన్ని రకాల చర్మ సౌందర్య ఉత్పత్తులను వాడి అలసిపోతారు. ముఖంపై మొటిమలు వచ్చే ప్రమాదం ఉందనుకున్న సమయంలో మన చర్మంలో ఉండే ఆరోగ్యకరమైన కణాలు చర్మం మీది పొరకు వస్తాయి. ఆరోగ్యకర కణాల టర్నోవర్ రేటు పెరగడం వలన మన చర్మంపై మొటిమలు రాకుండా ఉంటాయి. మన చర్మం అనేక లేయర్లను కలిగి ఉంటుంది. కనుక ఒక లేయర్ పాడయిపోయినప్పటికీ మరో లేయర్ మన చర్మంపై మొటిమలు రాకుండా కాపాడుతుంది. కానీ మన చర్మం పొడి బారి పోయినపుడు మొటిమలు వచ్చే ప్రమాదం ఉంది. ప్రముఖ ఆరోగ్య నిపుణులు చెప్పిన దాని ప్రకారం.. మానవ శరీరం చూసేందుకు ఎటువంటి తేడా లేకుండా ఉన్నా.. చర్మం రకాలు వివిధ రకాలుగా ఉంటాయి. ఆయిలీ, డ్రై తదితర రకాలు ఉంటాయి. అన్ని రకాల సౌందర్య సాధనాలు వివిధ రకాల చర్మాలు గల వారికి అంతగా సరిపోవు. కావున ఏదైనా ఉత్పత్తిని కొనే ముందు ఎటువంటి రకం చర్మం కల వారికి సరిగ్గా సరిపోతుందో చూసి కొనాలి. ఒకే రకమైన సౌందర్య ఉత్పత్తులు అందరికీ సరిపోవనే విషయం గుర్తుంచుకోవాలి.

# నత్తనడకన భీమిలి- నర్సీపట్నం (బీఎన్) రోడ్డు పనులు



**చోడవరం, పతాకం న్యూస్:** వర్షాకాలం ముగిసి రెండు నెలలు దాటినప్పటికీ భీమిలి–నర్సీపట్నం (బీఎన్) రోడ్డు పనుల్లో కదలిక లేదు. ఈ ఏడాది మార్చిలోగా పనులు పూర్తి చేస్తామని, ప్రభుత్వం నిధులు కూడా కేటాయించిందని గత నెలలో కోర్టు విచారణకు హాజరైన సందర్భంలో ఆర్అండ్బీ ఉన్నతాధికారులు తెలిపారు. గడువులోగా పనులు పూర్తి చేస్తామని కోర్టుకు లిఖితపూర్వకంగా హామీ కూడా ఇచ్చారు. సంక్రాంతి పండగ ముందు జిల్లా పర్యటనకు వచ్చిన ఆర్అండ్బీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు జిల్లాలో వివిధ రహదారుల అభివృద్ధి పనులతోపాటు బీఎన్ రోడ్డు పనులు కూడా త్వరలోనే పూర్తవుతాయని ప్రకటించారు. అయినాసరే బీఎన్ రోడ్డు పనుల్లో ఎటువంటి పురోగతి లేదు. రెండు నెలల క్రితం గోవాడ, వెంకన్నపాలెం గ్రామాల వద్ద కల్వర్టుల నిర్మాణానికి డైవర్షన్ రోడ్డు పనులు చేపట్టి, నాలుగు రోజులు హడావిడి చేసి ఆ తరువాత పూర్తిగా ఆపేశారు. బీఎన్ రోడ్డు పనులు పూర్తిచేయకపోవడానికి ప్రభుత్వం బిల్లులు మంజూరు చేయకపోవడమే కారణమంటూ ఇటీవల వరకు కాంట్రాక్టర్కు చెందిన ప్రతినిధులు చెబుతూ వచ్చారు. అయితే ప్రభుత్వం ఇటీవల రూ.5 కోట్లు విడుదల చేయడంతోపాటు, గ్రాంటు కూడా అందుబాటులో ఉంచినట్టు ఆర్అండ్బీ అధికారులు చెబుతున్నారు.

కానీ కాంట్రాక్టర్తో పనులు చేయించడంలో అధికారులు ఎందుకు విఫలం అవుతున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎన్డీబీ నిధులతో చేపట్టిన ఈ రహదారిలో కొన్ని వర్కులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక గ్రాంటును కూడా కేటాయించి టెండర్లు కూడా పిలిచింది. కానీ ప్రధానమైన రహదారి పనులను కాంట్రాక్టర్ మొదలుపెట్టలేదు. ఉమ్మడి జిల్లా రవాణాలో కీలకమైన బీఎన్ రోడ్డు అధ్వానంగా వుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వైసీపీ హయాంలో ఐదేళ్లపాటు నిర్వహణను గాలికొదిలేయడంతో ఈ పరిస్థితి ఏర్పంది. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర దాటినప్పటికీ పరిస్థితిలో అణువంతైనా మార్పులేదు. పైగా రవాణా కష్టాలు మరింత పెరిగాయి. అక్కడక్కడ గోతులను గ్రావెల్, కాంక్రీట్ మిక్చర్తో కప్పారు. వాహనాల రాకపోకలతో దుమ్ము, ధూళి ఎగిసి వాహచోదకులు ప్రయాణికుల కళ్లల్లో పడుతున్నది.

## శాంతి బహుమతిని వెనక్కి తీసుకోండి



**ఓస్లో :** తనకు ప్రదానం చేసిన నోబెల్ శాంతి బహుమతిని వెనిజులా ప్రతిపక్ష నేత మరియా కొరీనా మచాడో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్కు అందజేయడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మచాడో చర్యపై నోబెల్ ఫౌండేషన్ కూడా ఆగ్రహంతో ఉంది. మచాడోకు ప్రకటించిన శాంతి బహుమతిని రద్దు చేయాలని లేదా దానిని వేరే వారికి బదిలీ చేయాలని పలువురు ప్రముఖులు నోబెల్ ఫౌండేషన్ను కోరుతున్నారు. నోబెల్ బహుమతి ట్రంప్ చేతిలోకి వెళ్లినా అది మచాడో పేరిటే ఉంటుందని నోబెల్ ఇన్స్టిట్యూట్ వివరణ ఇచ్చింది. 'మచాడో బంగారు పతకాన్ని ట్రంప్కు ఇచ్చినప్పటికీ ఆ బహుమతి ఆమె పేరిటే ఉంటుంది. బహుమతిని బదిలీ చేయడం, పంచుకోవడం లేదా రద్దు చేయడం కుదరదని నోబెల్ ఇన్స్టిట్యూట్ ఇప్పటికే స్పష్టం చేసింది. ఈ నిర్ణయంలో ఎలాంటి మార్పు లేదు' అని గత వారం తెలియజేసింది. దీనిపై పునరాలోచన చేయాలని అభ్యర్థనలు రావడంతో నోబెల్? ఫౌండేషన్? మరోసారి వివరణ ఇచ్చింది. నోబెల్? బహుమతిని బదిలీ చేయడానికి లేదా రద్దు చేయడానికి ఆల్ఫ్రెడ్ నోబెల్ నిబంధనలు అంగీకరించవని తెలిపింది.

మచాడో చర్యపై నార్వేలో మాత్రం తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మచాడో చర్య అసంబద్ధమైనదని, నోబెల్ బహుమతి గౌరవానికి భంగం కలిగిస్తోందని సోషలిస్ట్? లెఫ్ట్ పార్టీ నేత కిర్స్టీ బెర్గ్స్టో విమర్శించారు. శాంతి బహుమతిని వేరొకరికి ఎలా ఇస్తారని ప్రశ్నించారు. గ్రీన్లాండ్పై ట్రంప్ పదే పదే చేస్తున్న హెచ్చరికలను చూస్తుంటే ఆయనకు ఈ బహుమతిని అందజేయడం వెర్రితనమని అన్నారు. సెంటర్ పార్టీ నేత ట్రిగ్వే స్లాగ్స్వోల్డ్ వెదం మాట్లాడుతూ ఒకరికి ప్రదానం చేసిన బహుమతిని అంగీకరించడమంటే ట్రంప్ ఎలాంటి వ్యక్తో అర్థమవుతోందని వ్యాఖ్యానించారు. మచాడో చర్య అవమానకరమని, నష్టదాయకమని ఓస్లో మాజీ మేయర్ రేమండ్ జొహన్సేన్ చెప్పారు. శాంతి బహుమతిని ట్రంప్ అవమానించారని ఓస్లో యూనివర్సిటీలో అంతర్జాతీయ విధాన నిపుణుడు ప్రొఫెసర్ మాట్లరీ అన్నారు.




## రవీంద్ర జడేజా అశ్విన్ కీలక సూచన



టీమిండియా స్టార్ స్పిన్నర్ రవీంద్ర జడేజా వన్డేల్లో కొంతకాలంగా ఆశించిన స్థాయిలో రాణించడం లేదు. ఇటీవల న్యూజిలాండ్తో జరిగిన మూడు వన్డేల సిరీస్లోనూ జడ్డూ ఒక్క వికెట్ కూడా పడగొట్టలేకపోయాడు. దీంతో వన్డే ఫార్మాట్లో అతడి కెరీర్ ముగిసినట్లేనని సోషల్ మీడియాలో తెగ ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో జడేజా గురించి అతడి మాజీ సహచరుడు, టీమిండియా స్టార్ ఆల్రౌండర్ రవిచంద్రన్ అశ్విన్ కీలక వ్యాఖ్యలు చేశాడు. బౌలింగ్ పరంగా జడ్డూకు పలు కీలక సూచనలు చేశాడు.

'జడేజాకు ప్రత్యేకమైన బలాలు ఉన్నాయి. వాటినే అనుసరిస్తూ బౌలింగ్ చేస్తాడు. కానీ ఒక స్నేహితుడిగా నేను జడేజాకు సూచనలు చేస్తూనే ఉంటాను. భిన్నంగా ప్రయత్నిస్తే ఏమవుతుంది? బిషన్ సింగ్ బేడీ, మణిందర్ సింగ్ లేదా మిచెల్ శాంట్నర్లా కొత్తగా బౌలింగ్ చేయమని ఇదివరకే చెప్పా. కొత్త విధానంలో విఫలమైతే జట్టు నుంచి బయటకు పంపిస్తారు. కానీ నువ్వు మొండిగా ఉండి పాత పంథాలోనే బౌలింగ్ చేస్తూ విఫలమైనా కూడా టీమ్ నుంచి తప్పిస్తారు. కాబట్టి కొత్తగా ప్రయత్నించి బాగా రాణిస్తే పరిస్థితిలో మార్పు వస్తుంది. అతిగా ఆలోచించి ఏదైనా ప్రతికూలంగా జరుగుతుందని భావించే బదులు సానుకూలంగా ఆలోచించాలి.

జడేజా బౌలింగ్ను ఐదేళ్లుగా గమనిస్తున్నా. నెట్స్లో ప్రాక్టీస్ చేస్తున్నప్పుడు అతడు క్యారమ్ బాల్ ప్రయత్నిస్తాడు. కానీ మ్యాచులో ఆ అస్త్రాన్ని సంధించడు. చాలాకాలంగా తనకు సక్సెస్ను తెచ్చిపెట్టిన బలాలనే నమ్ముతాడు. ఇప్పుడున్న పరిస్థితుల్లో జడేజా తన కెరీర్ను కాపాడుకోవాలంటే విరాట్ కోహ్లిని చూసి నేర్చుకోవాలి. అతను ఏ మాత్రం కంగారు పడకుండా స్వేచ్ఛగా ఆడుతున్నాడు. అందుకే రాణిస్తున్నాడు' అని అశ్విన్ పేర్కొన్నాడు.

## భారత జట్టు కోచ్ గంభీర్పై సర్వత్రా విమర్శలు



టాలెంటెడ్ ఆటగాళ్లు, ఎంతో అనుభవం ఉన్న సీనియర్లతో కళకళలాడే భారత జట్టుకు ఇప్పుడు కాలం కలిసి రావడం లేదు. ముఖ్యంగా గౌతమ్ గంభీర్ కోచ్గా బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి టీఎండియా ఊహించని రీతిలో ఘోరమైన ఓటములను చవిచూస్తోంది. మొన్న ఆదివారం ఇండోర్లో జరిగిన మూడో వన్డేలో న్యూజిలాండ్ చేతిలో 41 పరుగుల తేడాతో ఓడిపోవడమే దీనికి నిదర్శనం. విరాట్ కోహ్లి సెంచరీతో పోరాడినా జట్టును గెలిపించలేకపోయాడు. గంభీర్ హయాంలో భారత్ ఎదుర్కొన్న చేదు జ్ఞాపకాలు ఏంటి అనే వివరాల్లోకి వెళితే.. టీమచవతీతీచండియా చరిత్రలోనే న్యూజిలాండ్ జట్టు మన దేశానికి వచ్చి వన్డే సిరీస్ గెలవడం ఇదే మొదటిసారి. అంతకుముందు 1988 నుంచి 2023 వరకు కివీస్ టీమ్ భారత్లో ఏడు ద్వైపాక్షిక సిరీస్లు ఆడితే ఏడింటిలోనూ ఓడిపోయింది. కానీ ఈసారి మాత్రం వారు 2–1తో సిరీస్ను కైవసం చేసుకుని గంభీర్ కోచింగ్లో భారత్కు మొదటి దారుణమైన పరాభవాన్ని మిగిల్చారు. అసలు ఇలాంటి రీతిలో సిరీస్ చేజారుతుందని ఎవరూ ఊహించలేదు. జట్టు మంచి ఫామ్?లో ఉన్నట్లు అనిపిస్తున్నా ఫలితం మాత్రం దారుణంగా ఉంటోంది. నవంబర్ 2024లో న్యూజిలాండ్ జట్టు భారత్లో మూడు టెస్టుల సిరీస్ను 3–0తో క్లీన్ స్వీప్ చేసి చరిత్ర సృష్టించింది. కనీసం మూడు మ్యాచులు ఉన్న టెస్ట్ సిరీస్?లో భారత్ తన సొంత గడ్డపై వైట్?వాష్ అవ్వడం ఇదే తొలిసారి. బెంగళూరులో జరిగిన తొలి టెస్టులో భారత్ కేవలం 46 పరుగులకే ఆలౌట్ అవ్వడం కూడా గంభీర్ హయాంలోనే జరిగింది. టాప్ ప్లేయర్స్ అందరూ ఒకేసారి ఫామ్ కోల్పోవడం కూడా పెద్ద షాక్ అనే చెప్పాలి. బ్యాటింగ్ లైనప్?లో క్లారిటీ లేకపోవడం ఈ పరాభవానికి ప్రధాన కారణమని కొందరు సీనియర్లు కామెంట్ చేశారు.

వరల్డ్ టెస్ట్ ఛాంపియన్షిప్ మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు జరిగిన రెండు ఎడిషన్లలోనూ భారత్ ఫైనల్ చేరి రన్నరప్గా నిలిచింది. కానీ గంభీర్ కోచ్గా ఉన్నఈ సమయంలో 2027 డబ్ల్యూటీసీ ఫైనల్కు దాదాపు దూరమైంది. న్యూజిలాండ్తో జరిగిన 3–0 ఓటమి, ఆ తర్వాత ఆస్ట్రేలియా పర్యటనలో సిరీస్ కోల్పోవడం వల్ల భారత్ ఫైనల్ ఆశలు ఆవిరయ్యాయి. ఇప్పుడు డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో 48.15 పాయింట్ పర్సెంటేజీతో ఆరో స్థానంలో ఉంది. ఇకపై భారత్ ఇంకా తొమ్మిది టెస్టులు (శ్రీలంకతో 2, న్యూజిలాండ్తో 2, ఆస్ట్రేలియాతో 5) ఆడాల్సి ఉంది. ఈ సిరీస్ల్లో వరుస విజయాలు నమోదు చేస్తే 74.07 పర్సెంటేజీకి చేరుకుంటుంది. అప్పుడు ఫైనల్? చేరేందుకు అవకాశాలు ఉంటాయి. కానీ ఇది జరగడం అంత సులభం కాదు! అయితే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్షిప్కు డిమాండ్ పెరుగుతున్న క్రమంలో టీమిండియా నుంచి ఇలాంటి ప్రదర్శన ఫ్యాన్స్ను నిరాశపరిచింది. ఆగస్టు 2024లో శ్రీలంకతో జరిగిన వన్డే సిరీస్ను భారత్ 2–0తో కోల్పోయింది. గత 27 ఏళ్లలో శ్రీలంక చేతిలో భారత్ ద్వైపాక్షిక వన్డే సిరీస్ ఓడిపోవడం ఇదే మొదటిసారి. అంతకుముందు 1997లో శ్రీలంక చేతిలో ఓడిపోయిన భారత్, ఆ తర్వాత వరుసగా 13 సిరీస్?లలో ఓటమి లేకుండా దూసుకుపోయింది. కానీ గంభీర్ రాకతో ఆ రికార్డు బ్రేక్ అయ్యింది. శ్రీలంక ఇతర చిన్న జట్లతో ఓడిపోతున్న సమయంలో భారత్ను ఓడించడం పెద్ద షాక్ అనే చెప్పాలి. గడిచిన పదేళ్లలో భారత్ ఒక్కసారి కూడా ఆస్ట్రేలియా చేతిలో బోర్డర్ గావస్కర్ ట్రోఫీని కోల్పోలేదు. 2018–19 అలాగే 2020–21 లో ఆస్ట్రేలియా గడ్డపైనే వారిని ఓడించి వరుసగా నాలుగుసార్లు ట్రోఫీని నిలబెట్టుకుంది. అయితే 2024–25 లో గంభీర్ కోచింగ్లో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లిన భారత్ 3–1తో సిరీస్ను కోల్పోయి, పదేళ్ల తర్వాత ట్రోఫీని ప్రత్యర్థికి అప్పగించింది. గంభీర్ కోచ్గా వచ్చిన తర్వాత జట్టులో ఆ దూకుడు తగ్గిందని ఫ్యాన్స్ భావిస్తున్నారు.




# ఎక్కువ పారితోషికం వార్తల్లో నిజం లేదు: రష్మిక

పబ్లిక్ లైఫ్ లో ఉండే తారలపై రూమర్లు తప్పవని నటి రష్మిక మందన్న చెప్పారు. కొన్ని రూమర్లు ఎంతగానో బాధిస్తాయని తెలిపారు. అయితే, రూమర్లు సృష్టించే వారు కేవలం వ్యూస్ తో వచ్చే డబ్బు కోసమే ఆ పని చేస్తారని రష్మిక అన్నారు. ఓ చిట్ చాట్ లో అభిమానుల ప్రశ్నలకు జవాబులిస్తూ రష్మిక పలు ఆసక్తికర విశేషాలను పంచుకున్నారు. ఇండస్ట్రీలో అత్యధిక పారితోషికం తీసుకునే నటి అంటూ తనపై వచ్చిన రూమర్లపై రష్మిక స్పందించారు. అది నిజమైతే బాగుండని తాను కూడా ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. తాను హీరోయిన్ గా నటించే సినిమాల్లో ఐటెం సాంగ్ లు చేయడానికి సిద్ధమేనని చెప్పారు. ఇండస్ట్రీలోని ముగ్గురు డైరెక్టర్లు అడిగితే తాను హీరోయిన్ కాకున్నా సరే వారి సినిమాల్లో ఐటెం సాంగ్ లు చేయడానికి సిద్ధమని రష్మిక తెలిపారు. అయితే, ఆ డైరెక్టర్లు ఎవరనేది మాత్రం రష్మిక వెల్లడించలేదు. "మీడియాలో, సోషల్ మీడియాలో వ్యూస్ కోసం కొంతమంది రూమార్లు సృష్టిస్తుంటారు.. నిజం చెప్పాలంటే ఆ వార్తలు కూడా ఎంతోమందిని పోషిస్తున్నాయి. అందుకే బతకనీ లెమ్మని వదిలేస్తా" అంటూ రష్మిక ఓ అభిమానికి జవాబిచ్చారు. 2016 నుంచి ఇప్పటివరకూ ఒకేలా పనిచేస్తున్నానని రష్మిక చెప్పారు. అన్ని భాషల్లో, అన్ని రకాల చిత్రాల్లోనూ నటించాలనేది తన కోరిక అని చెప్పుకొచ్చారు. భాషాపరమైన హద్దులు పెట్టుకోకుండా సినిమాలను ఎంచుకుంటున్నట్లు తెలిపారు. ఒక హీరోయిన్ గా ప్రేక్షకులకు వినోదాన్ని పంచడమే తన పని అని, అందరికీ నచ్చేలా వైవిధ్యమైన చిత్రాలు చేయడానికి ప్రయత్నిస్తుంటానని వివరించారు. ఇండస్ట్రీలో ఉన్నవారికి నెగెటివిటీ అనేది కామన్? అని రష్మిక చెప్పారు. నటులు అందరి పైనా ఎప్పుడూ ఏవేవో వార్తలు వస్తూనే ఉంటాయన్నారు. అయితే, ఏదో ఒకరోజు ప్రజలకు నిజం తెలుస్తుందనే ఉద్దేశంతోనే వాటిపై స్పందించడం లేదని వివరించారు.



# శరవేగంగా 'కొరియన్ కనకరాజు' షూటింగ్

వరుణ్ తేజ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు' మేర్లపాక గాంధీ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ హారర్ కామెడీ--ఫాంటసీ చిత్రం నుండి తాజాగా ఫస్ట్ గ్లింప్స్ విడుదల చేశారు. వరుణ్ తేజ్ పుట్టినరోజు సందర్భంగా 'విటి 15' ప్రాజెక్ట్ టైటిల్‌తో పాటు ఈ గ్లింప్స్‌ను రిలీజ్‌చేశారు. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. అలాగే సీనియర్ నటి తులసి, కమెడియన్ సత్య కీలక పాత్రల్లో కనిపించనున్నారు. యువీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్లు సంయుక్తంగా ఈ సినిమాను భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. తమన్ స్వరాలు సమకూరుస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతున్న ఈ సినిమాను ఈ వేసవిలో విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.



# తన పెళ్లి వార్తలన్నీ అవాస్తవం
## డింపుల్ హయంతి

మాస్ మహారాజా రవితేజ నటించిన తాజా చిత్రం 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' థియేటర్లలో విడుదలై మంచి స్పందనను అందుకుంటోంది. వినోదంతో పాటు కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునే కథనంతో తెరకెక్కిన ఈ సినిమాకు కిషోర్ తిరుమల దర్శకత్వం వహించారు. ఆషిక రంగనాథ్, డింపుల్ హయతి కథానాయికలుగా నటించి తమ పాత్రలకు న్యాయం చేశారు. ముఖ్యంగా డింపుల్ హయతి గ్లామర్‌తో పాటు నటన పరంగా కూడా ప్రేక్షకులను అలరిస్తోంది.

మరోవైపు, సినిమా సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తున్న డింపుల్ హయతి వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పుకార్లు సోషల్ మీడియాలో హల్?చల్ చేస్తున్నాయి. ఆమెకు డేవిడ్ అనే వ్యక్తితో ఇప్పటికే రహస్యంగా పెళ్లి జరిగిందని, ఇద్దరూ కలిసే ఉంటున్నారని నెట్టింట వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.

ఈ ప్రచారంపై తాజాగా డింపుల్ స్వయంగా స్పందిస్తూ క్లారిటీ ఇచ్చింది. సోషల్ మీడియాలో ఓ అభిమాని అడిగిన ప్రశ్నకు ఆమె సమాధానమిస్తూ, తనకు ఇప్పటివరకు పెళ్లే కాలేదని స్పష్టం చేసింది. తన పెళ్లి గురించి వస్తున్న వార్తలన్నీ పూర్తిగా అవాస్తవమని, వాటిలో ఎలాంటి నిజం లేదని చెప్పింది. ఇలాంటి రూమర్స్ సృష్టించవద్దని కోరింది.








Edited, Printed, Published & Owned by **LEKKALA SREENU** and Published from D.NO: 4-14/5-201, Revenue Ward NO. 57, Aganampudi, Near Toll Gate, Duvvada, Talarivanipalem,VISAKHAPATNAM, AP-530049 and Printed at **Guddapuvalasa Ramani**, D.No. 18-135/1/1, Opp. Apollo Hospital, Pedagadhili, VISAKHAPATNAM, A.P.-530040. E-mail: Pathakamnews.ap@gmail.com, **Mobile No: 7097975757, Reg No. APTEL/25/A2082**